


దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor

9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX

NANDINI MEMENTOS

Corporate Gifting & Printing Services

Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com

Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 136 | ది. 30-7-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 136 | Date : 30-7-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# ఏపీ సముద్ర తీరం...అభివృద్ధికి ముఖ ద్వారం

- పోర్టులు, పోర్టు ఆధారిత పరిశ్రమలు,షిప్ బిల్డింగ్ యూనిట్లు, టూరిజంలో అవకాశాలు
- అవకాశాలు పుష్కలం- వచ్చి వినియోగించుకోండి
- సింగపూర్ సీఈఓల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు





**సింగపూర్,జూలై 29 (వార్తాప్రభ) :** సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ కంపెనీల సీఈఓలతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలను వివరిస్తూ... రాష్ట్రం లో సుదీర్ఘతీరప్రాంతం ఏపీకి అతిపెద్ద వనరు అని ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్రంలో మారిటైం ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పనపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ప్రణాళికల్లో భాగంగా..తాము పోర్టుల నిర్మాణం, పోర్ట్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. ఈ మేరకు పక్కా ప్రణాళికలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో 1053 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం వెంబడి 6 ఆపరేటింగ్ పోర్టులు ఉన్నాయని...మరో నాలుగు కొత్త పోర్టులు రానున్నాయని వెల్లడించారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించాలనేది ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించడంతో పాటు డ్రై పోర్టు నిర్మాణం వంటి వాటిపై ఆలోచనలు చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. ఇన్ లాండ్ వాటర్ వేస్ ద్వారా కూడా సరుకు రవాణా చేపట్టేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు. దీంతోపాటు టూరిజానికి పెద్ద పీట వేస్తున్నామని.. ఈ ప్రణాళికల్లో భాగంగా క్రూయిజ్ టూరిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

**తీర ప్రాంతం... పెట్టుబడులకు గమ్యస్థానం..** రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉండడాన్ని తాము ఓ అవకాశంగా మలుచుకునేందుకు అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. తమ రాష్ట్రానికి ప్రకృతి ఇచ్చిన వరాన్ని రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన వనరుగా మార్చుకునేలా ఆలోచనలు చేస్తున్నామని సీఎం చెప్పారు. షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణానికి కూడా ఏపీలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని స్పష్టం చేశారు. దీని ద్వారా ఆర్థిక కార్యకలాపాలు పెరగడానికి ఉపయోగ పడుతుందని చంద్రబాబు చెప్పారు. పెట్టుబడులు పెట్టేందుకు పరిశ్రమలు ప్రణాళికతో వస్తే...అన్ని రకాలుగా సహకరిస్తామని సీఎం చెప్పారు. శ్రీ సిటీకి దగ్గర లోనే 5 పోర్టులు అందుబాటులో ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ఈస్ట్ కోస్ట్ ప్రాంతంలో కొత్త పోర్టులతో అనేక అవకాశాలు వస్తాయనే అంశాన్ని సీఈఓల దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. తీర ప్రాంతంలో పెట్టుబడులకు ఇది సరైన సమయమని...ప్రభుత్వ పాలసీలు పరిశీలించాలని.. ప్రోత్సాహకాలు ఇస్తామని చంద్రబాబు వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ఏపీలో అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడిదారులకు సహకరిస్తామని.. వారి పెట్టుబడికి ఎలాంటి నష్టం ఉండదని సీఎం భరోసా ఇచ్చారు. పాపులేషన్ ఇన్ ఇండియా, బిజినెస్ ఇన్ ఇండియా, గ్రోన్ ఇన్ ఇండియా అనే విషయాన్ని గుర్తించాలని చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పరిశ్రమల ప్రతినిధులతో నిత్యం అందుబాటులో ఉంటారని... పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తల కోసం సహకరించేందుకు సిద్ధంగా ఉంటారని సీఎం చెప్పారు. అనుమతులు ఆలస్యం అయ్యే ప్రసక్తి ఉండదని.. ఆలస్యమైతే డీమ్డ్ టుబి విధానాన్ని కూడా అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాలుష్యరహిత హైదరాబాదే లక్ష్యం...

- పాతికేళ్ల అవసరాలకు తగినట్లు ప్రణాళికలు..
- మెట్రో పనులు వేగవంతం చేయాలి...
- నగరానికి ఐకానిక్ గా మూసీ అభివృద్ధి ఉండాలి
- ఎంఏయూడీ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూలై 29 (వార్తాప్రభ) :** హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... అటువంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదన్నారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని సీఎం ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని... ఇందుకు రానున్న 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందుకుగానూ ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని సీఎం సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని... నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని సీఎం సూచించారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. మార్గదర్శకాల రూపకల్పనలో తగు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. పాతబస్తీలో మెట్రో పనుల పరిస్థితిపైనా సీఎం ఆరా తీశారు. అవసరమైన నిధులు ఇప్ప టికే విడుదల చేసినందున అక్కడ అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహిం చబోమని హెచ్చరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సీఎం సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలని... పార్క్, మీరాలం ట్యాంక్ తోపాటు నగరాన్ని వీక్షించేలా హోటల్ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి (హెచ్ఎండీఏ ఏరియా) కార్యదర్శులు ఇలంబర్తి, టి.కె.శ్రీదేవి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ కే.శశాంక, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఇ.వి. నరసింహారెడ్డి, జేఎండీ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# ఏం జరిగినా యాప్‌లో అప్‌లోడ్ చేయండి..

- తప్పుచేసిన వారికి సినిమా చూపిస్తా..!
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్



**తాడేపల్లి,జూలై 29 (వార్తాప్రభ) :** ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రెడ్‌బుక్ తీసుకొచ్చిన నారా లోకేష్.. తప్పుచేసినవారిని వదిలేది లేదంటూ హెచ్చరిస్తూ వచ్చారు.. ఇక, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఏ కేసులు పెట్టినా.. అది రెడ్‌బుక్ ప్రకారమే జరుగుతోందని.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది అంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు వైసీపీ నేతలు. అయితే, ఇప్పుడు వైఎస్ జగన్ డిజిటల్ ఉద్యమానికి తెరలేపేందుకు రెడీ అవుతున్నారు.. త్వరలోనే ఓ యాప్ తీసుకువస్తున్నాం.. అన్యాయం జరిగినా.. తప్పు జరిగినా.. ఆ యాప్‌లో అప్‌లోడ్ చేయండి.. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ పీఏసీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు జగన్. త్వరలోనే పార్టీ తరఫున యాప్ విడుదలచేస్తాం.. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే ఆ యాప్‌లో నమోదు చేయవచ్చు అన్నారు.. పలానా వ్యక్తి, పలానా అధికారి.. వారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని చెప్పొచ్చు.. ఆధారాలు కూడా ఆ యాప్‌లో పెట్టొచ్చు.. ఆ ఆధారాలన్నీ కూడా అప్‌లోడ్ చేయొచ్చు.. ఆ కంప్లైంట్ ఆటోమేటిగ్‌గా మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తోందన్నారు.. అయితే, ఆ ఫిర్యాదులపై మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే కచ్చితంగా పరిశీలన చేస్తాం అని వెల్లడించారు.. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు.. ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయొచ్చు.. ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని మరోసారి వైఎస్ జగన్ హెచ్చరించారు.

# 'మండలి'కి మంత్రి యోగం ఉన్నట్టేనా..!



**సీఎం చంద్రబాబు తన మంత్రి వర్గాన్ని విస్తరించడం.. లేదా ప్రక్షాళన చేసే దిశగా అడుగులు వేస్తున్నారని గత వారం రోజులుగా వార్తలు వస్తున్నాయి. ముగ్గురు నుంచి నలుగురు మంత్రులను పక్కన పెట్టడంతో పాటు.. బలమైన నాయకులను మంత్రి వర్గంలోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. వైసీపీ పై ఫైర్ బ్రాండ్ నాయకుల మాదిరిగా విరుచుకుపడే వారికి అవకాశం ఉంటుందని కూడా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శాసన మండలికి అవకాశం చిక్కుతుందా? అనేది ఇప్పుడు జరుగుతున్న చర్చ. సీఎం చంద్రబాబు హయాంలో ఇటు శాసన సభ, అటు శాసన మండలి నుంచి కూడా.. సభ్యులను మంత్రి వర్గంలోకి తీసుకునే సంప్రదాయం ఉంది.**

**అమరావతి , జూలై 29 (వార్తాప్రభ) :** గతంలో 2014-19 మధ్య యనమల రామకృష్ణుడు, నారా లోకేష్, నారాయణలకు ఇలానే మంత్రి పదవులు దక్కాయి. వారు అప్పట్లో మండలి సభ్యులుగా ఉన్నారు. అయినప్పటికీ.. తన మంత్రివర్గంలో చంద్రబాబు అవకాశం ఇచ్చారు. అయితే.. ఈ దఫా మాత్రం చంద్రబాబు బృందంలో అందరూ.. శాసన సభకు ఎన్నికైన వారే.. మంత్రులుగా ఉన్నారు. ఇప్పుడు ఒక్కరు కూడా.. మండలికి చెందిన వారు లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో మండలిలో బల మైన వాయిస్ వినిపించడం లేదన్న చర్చ కూడా ఉంది. శాసన సభ నుంచే మంత్రులు.. కొందరు మండలిలోకి వెళ్లి.. వాయిస్ వినిపిస్తున్నారు. అలా కాకుండా.. మండలిలో ఉన్న నాయకులకు కూడా మంత్రి పదవులు ఇవ్వాలన్న చర్చ ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా జరుగుతున్న మంత్రి వర్గ కూర్పు, చేర్పులలో మండలికి కూడా అవకాశం దక్కుతుందన్న చర్చ జోరుగా సాగుతోంది.ఒకవేళ ఈ అంచనానే కరెక్ట్ అయితే.. మండలి నుంచి ఎవరికి మంత్రి యోగం దక్కుతుంది? అనేది ఆస క్తిగా మారింది. ఫైర్ బ్రాండ్ నాయకురాలు.. వైసీపీపై నిప్పులు చెరిగే స్వభావం ఉన్న కావలి గ్రీష్మ ప్రసాద్ వైపు అందరి వేళ్లూ కనిపిస్తున్నాయి. ఆమెను అసలు మండలికి తెచ్చింది కూడా వైసీపీపై బలమైన వాయిస్ వినిపిస్తారనే ఉద్దేశంతోనే. ప్రస్తుతం మండలి నుంచి కొందరు వైసీపీ నాయకులు బయటకు వచ్చినా.. బలం అయితే... తగ్గలేదు. ఈ క్రమంలో మండలిలో అధికార పార్టీ పైచేయి సాధించాలన్న ఉద్దేశంతోనే గ్రీష్మకు అవకాశం ఇచ్చారు. పనిలో పనిగా.. ఆమెకు మంత్రి పీఠం కూడా ఇస్తారా? అనేది చూడాలి. ఆమెను కాదంటే.. పురుష నాయకుల్లో ఒకరు సీమ నుంచి రెడీగా ఉన్నారని మరో చర్చ జరుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఏనుగులు సంచరించే ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి

- గ్రామస్తులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ముందస్తు సమాచారం ఇవ్వాలి
- అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేయాలి
- అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు



**విజయవాడ,జూలై 29 (వార్తాప్రభ) :** చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ సిబ్బంది గ్రామాలలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. సోమవారం ఉదయం అటవీ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఏనుగుల గుంపుల సంచారం, పంట పొలాలను ధ్వంసం చేయడం, ఏనుగుల దాడిలో ఇటీవల ఒక రైతు దుర్మరణంపై సమీక్షించారు. సోమవారం ఉదయం చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనపై అధికారులు వివరాలు అందించారు. 11 ఏనుగులు (ఇందులో నాలుగు ఏనుగులు పిల్లలు) ఒక గుంపుగా తిరుగుతూ కళ్యాణి డ్యామ్ సమీపంలోని సత్యసాయి ఎస్టీ కాలనీ దగ్గర పొలాలు, తోటలు తొక్కివేశాయని వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏనుగులు ఎటువైపు వెళ్తున్నాయి అనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్ళే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డి.ఎఫ్.ఓ. కార్యాలయాలు, పి.సి.సి.ఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలన్నారు. వీటితోపాటు ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు.

# నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తిన మంత్రులు..

-బేగంపేట్ ఎయిర్‌పోర్టులో అనుకున్న సమయంలో రాని ఉత్తమ్ పై కోమటిరెడ్డి ఫైర్



**నాగార్జునసాగర్,జూలై 29 (వార్తాప్రభ) :** వరద ప్రవాహం పెరగడంతో మంగళవారం నాగార్జున సాగర్ గేట్లను ఎత్తారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా ఉదయం 11 గంటలకు గేట్లను తెరిచారు. మొత్తం 14 గేట్లను 5 అడుగుల మేర ఓపెన్ చేశారు. అయితే సాగర్ గేట్లను ఎత్తడానికి ముందు బేగంపేట ఎయిర్‌పోర్టులో మంత్రులు గొడవపడ్డారు. షెడ్యూల్ ప్రకారం నల్లగొండ జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా మంగళవారం ఉదయం 10 గంటలకు నాగార్జున సాగర్ గేట్లను తెరువాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఉదయం 9 గంటలకు అందరూ బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నాగార్జునసాగర్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న ప్రకారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కానీ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గంట ఆలస్యంగా 10 గంటలకు వచ్చారు. ఈ విషయంలో కోమటిరెడ్డికి, ఉత్తమ్‌కు మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తాను నాగార్జునసాగర్‌కు రానని అలిగి బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి వెళ్లిపోయారు. దాంతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ మాత్రమే హెలికాప్టర్‌లో నాగార్జునసాగర్‌కు వెళ్లారు. పూజా కార్యక్రమం నిర్వహించి సాగర్ 14 గేట్లను ఎత్తారు. దాంతో కృష్ణమ్మ దిగువకు పరవళ్లు తొక్కుతూ పరుగులు తీస్తోంది. కాగా నాగార్జునసాగర్ జూలై నెలలో ఈ స్థాయిలో నిండటం గడిచిన 18 ఏళ్లలో ఇదే తొలిసారని అధికారులు తెలిపారు.


**ప్రకటన**

**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O. S. No. 166/2025**

Between : -

షేక్ అక్బర్ బాషా ... వాది

మరియు

షేక్ నూర్జహాన్ ... ప్రతివాది

To.,

**ప్రతివాది :**

షేక్ నూర్జహాన్, W/o. షేక్ అక్బర్ బాషా, D/o. షేక్ ఖాసిం, ప్రస్తుత నివాసం : C/o. దాసరి సురేష్ చంద్ర ముఖర్జీ, డోర్ నెంబర్. 20/23, గాంధీనగర్, మచిలీపట్నం.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 11-08-2025నకు వాయిదా అయి యున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం. 10-30 ని. లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**వాయిదా తేది :11-08-2025**

**తుంగల హరిబాబు**

వాది తరఫున న్యాయవాది

మచిలీపట్నం.

మచిలీపట్నం

28-07-2025



**బహిరంగ వేలం పాటల ప్రకటన**

RC NO:NIL తేదీ:29.07.2025

కృష్ణా జిల్లా గూడూరు మండలం లేళ్ళ గరువు గ్రామపంచాయతీ పరిధిలోని చేపల చెరువులు మూడు సంవత్సరములకు అనగా 2025-26,2026-27మరియు 2027-28 సంవత్సరములకు బహిరంగ వేలం పాటలు డిప్యూటీ ఎంపీడీవో, సర్పంచ్ గారి సమక్షంలో ది 04/08/2025 న అనగా సోమవారం మధ్యాహ్నం 2.00 గంటలకు నిర్వహించబడును. ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనువారు రూ 5000/- ధరావత్ ఫీజు చెల్లించి పాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

**చేపల చెరువుల వివరములు :**

| చెరువు పేరు | | విస్తీర్ణం |
|---|---|---|
| 1. లేళ్ళగరువు ఊర చెరువు | - | Acc 6.26 cent |
| 2. యాదవుల లేళ్ళగరువు ఊర చెరువు | - | Acc 12.36 cent |
| 3. మాలగుంట చెరువు | - | Acc 1.29 cent |
| 4. తుమ్మల చెరువు | - | Acc 1.7 cent |

**ఇట్లు : లేళ్ళగరువు గ్రామపంచాయతీ**

**గూడూరు మండలం**

## కాలువ పూడిక తీత పనులు ప్రారంభించిన నీటి సంఘం అధ్యక్షులు



**కృత్తివెన్ను,జూలై 29 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు డిసి చైర్మన్ నెక్కంటి విజయభాస్కర ఆదినారాయణ పర్యవేక్షణలో లక్ష్మీపురం నీటి సంఘ అధ్యక్షులు బొడ్డు ఏసు బాబు ఆధ్వర్యంలో లక్ష్మీపురం నుండి పల్లెపాలెం వెళ్ళు సబ్ ఛానల్ పనులు ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులగం చిన్నబ్బులు తెలుగుదేశం పార్టీ నాయకులు రావూరి తాతాజీ నాగిడి చెన్నకేశవరావు శీతాల తాతాజీ కొల్లాటి వెంకన్న కొప్పర్తి నాగేశ్వరరావు పంతులు మోకారామకృష్ణ నాగిడి గోవిందు బొడ్డు బాలకృష్ణ రేవు నెల బాలుడు మోకాచంద్రావు బొడ్డు లక్ష్మీనారాయణ మోకా సత్యనారాయణ పాల్గొన్నారు

## రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లు తొలగించిన టీ డి పి నేత చింతల



**పెనుగంచిప్రోలు, జూలై 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు ముళ్లపాడు వెళ్ళు రహదారి మధ్యలో రోడ్డుపై భారీ వృక్షం అడ్డంగా పడి ఉండటంతో రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అటుగా వెళుతున్న పెనుగంచిప్రోలు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య గమనించి వెంటనే జెసిబి నీ పిలిపించి జె సి బి సహాయంతో రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్టుని తొలగించారు. దీంతో రోడ్డుపై ప్రయాణికులు సాఫీగా ప్రయాణం సాగిస్తున్నారు. చెట్టుని వెంటనే తొలగించిన చింతల సీతారామయ్యకు స్థానికులు అభినందనలు తెలి పారు..

## ఘనంగా నాగ పంచ వేడుకలు..



**పెనుగంచిప్రోలు,జూలై 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు పడమర బజారు శ్రీ కోదండ రామాలయం వద్ద నాగ పంచ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, అర్చకులు పరాంకుశం బాలకృష్ణమాచా ర్యులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముండ్ల పాడు లో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే కార్యక్రమం..



**పెనుగంచిప్రోలు, జూలై 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని ముండ్లపాడు గ్రామంలో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి పి లావణ్య కుమారి, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడపాటి లావణ్య, మండల పరిషత్ ఉపా ధ్యా క్షులు గుంటుపల్లి వాసు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కన్వీనర్ల ప్రతిభకు పట్టం కట్టిన టిడిపి మండలాధ్యక్షుడు రాయల సుబ్బారావు



**విస్సన్నపేట,జూలై 29 (వార్తాప్రభ) :** సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలోని తాతకుంట్ల గ్రామంలో ఇంటింట ప్రచారం నూటికి నూరు శాతం పూర్తి చేసిన వారికి కొక్కెర గడ్డ సోమరాజు 171, చీపు శ్రీనివాసరావు 172, దమ్మలపాటి మురళి 173, షేక్ వలి బూత్174 కన్వీనర్లకు గ్రామ పార్టీ అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు పట్టు శాలవాలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఇంటింటా ప్రచారాన్ని తొలిసారి పూర్తి చేసిన ఘనత మన తాతగుంట్ల గ్రామానికే దక్కిందన్నారు. ఐక్యతతో పని చేద్దాం అపూర్వ విజయాలను సాధిద్దాం అని చెప్పారు. గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్, జడ్పిటీసి ఎన్నికలలో పోల్ మేనేజ్మెంట్ లో అనుభవం కలిగిన పార్టీ పెద్ద సహాయ సహకారాలతో అపూర్వ విజయాలు సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వీరమాచనేని కృష్ణ ప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, గమండల పార్టీ ఉపాధ్యక్షులు మేడ రాజశేఖర్, నియోజకవర్గ రైతు ఉపాధ్యక్షుడు దమ్మలపాటి సాంబశివరావు, కోలేటి రంగారావు, మహమ్మద్ పైజోల్ల షరీఫ్, బాణావతి పాపారావు, బాణావతి అశోక్, కావేటి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ నాయకురాలు సాలి గుణవతి, యూత్ నాయకులు గంటా రాజేష్ సాలి వెంకటేశ్వరరావు, కొక్కిరిగడ్డ వెంకీ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దేవస్థానం భూములు రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి: జాయింట్ కలెక్టరు టి నిషాంతి




**అమలాపురం,జూలై 29 (వార్తాప్రభ) :** సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టరు టీ.నిషాంతి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి, దేవాదాయ శాఖ అధికారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాల కులతో కలిసి రీ-సర్వే పురోగతిపై సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,దేవస్థాన భూముల రీ-సర్వే ఆలస్యం కావడంపై భక్తుల నుండి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కేశవదాసు పాలెం, అంతర్వేది, శృంగవరపాడు గొంది గ్రామాలలో మొత్తం 895 ఎకరాల భూమి దేవస్థానానికి చెందినదని చెప్పారు. ఇందులో 726 ఎకరాలు కొబ్బరి తోటలు, ఆక్వా చెరువులు, వ్యవసా య భూములుగా ఉండి వివిధ రకాల అద్దెలు, లీజుల ద్వారా ఆదాయం లభిస్తోందని దేవస్థానం ఈవో వెల్లడించినట్లు ఆమె పేర్కొన్నారు. మిగిలిన 139 ఎకరాలు దేవస్థానం ప్రత్యక్ష అధీనంలో ఉన్నాయని తెలిపారు.ఈ భూముల్లో 500 ఎకరాల రీ-సర్వే ఇంకా పెండింగ్‌లో ఉందని చెప్పారు. దేవస్థానం అధికారులతో కలిసి అద్దెలు, లీజుల చెల్లింపుల అంశా లపై కూడా సమీక్షించారు. గతంలో భూములపై వివిధ శాఖలతో నిర్వహించిన సమావేశాలు, తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు స్థితి తదితరాలను కూడా ఆమె ఆరా తీశారు.ఈ నేపథ్యంలో, రాబోయే ఆగస్టు 5న నిర్వహించను న్న రెండో సమీక్ష సమావేశా నికి, భూముల మొత్తం వివరాలు, లీజు డాక్యు మెంట్లు, ఖాళీ భూముల విస్తీర్ణం, ఆక్రమణలు, గత నిర్ణయాల అమలు పరిస్థి తులపై సమగ్ర నివేదికలతో హాజరు కావాలని ఆమె అధికారు లను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవో కె. మాధవి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ వి. సత్యనారాయణ, సర్వే ఎ.డి. కె.ప్రభాకర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ బాట



**తిరువూరు,జూలై 29 (వార్తాప్రభ) :** పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలను సందర్శించిన రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు- పానుగంటి చైతన్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర.హాస్టల్ విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కూటమి సర్కార్గురుకుల హాస్టళ్లలో విద్యార్థుల అవస్థలు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం.వంటశాల, తరగతి గదులు, హాస్టల్ గదులు, మరుగుదొడ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన విద్యార్థి విభాగం నాయకులు. భోజనం,ఫ్యానులు, మరుగుదొడ్లు అధ్వాన స్థితిలో ఉన్నాయి. గత ఏడాది నుండి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం ఒక రూపాయి మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచలేదు.గదులకు విరిగిన తలుపులు, మరుగుదొడ్లు దుర్గాంతం వెదజల్లుతున్న మరుగుదొడ్లు.సంక్షేమ హాస్టల్ లో ఎలా ఉంటే పిల్లలకి ఆరోగ్యం క్షీణించక ఏమౌతుందని ప్రశ్నించారు. అరకొర నిధులతో మెనూ పక్కనపెట్టి కుళ్ళిన కూరగాయలతో వంటలు వండుతున్నారు. విద్యార్థుల యొక్క విలువైన భవిష్యత్తును కూటమి ప్రభుత్వం కాలరాస్తుంది.కాస్మోటిక్ చార్జీలు చెల్లించడం లేదని విద్యార్థులే చెప్తున్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ హాస్టల్లో పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని సాక్షాత్తు హైకోర్టు తెలిపిందన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,878 గురుకుల పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులు 6.లక్షల 35వేల పైచిలుకు విద్యార్థులు చదువుతున్నారు.. అనకాపల్లి, నంద్యాల జిల్లాలో కలుషితమైన ఆహారం తినడం వల్ల విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు.కూటమి కూటమి ప్రభుత్వంలో టీచర్ల, హాస్టల్ వార్డెన్ల ఖాళీలను వెంటనే జరపాలని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.శిథిలా వ్యవస్థలో ఉన్న భవనాలకు మరమ్మత్తులు వెంటనే చేయించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ల బాట అనంతరం 1వ తేదీన జిల్లా కలెక్టర్ లకు మెమోరాండం తెలియజేస్తాం.. కలెక్టర్లకు కలిసి హాస్టల్లో ఉన్న అధ్వాన పరిస్థితులను వివరిస్తాం.. నెల రోజులు గడువు కూడా ఇస్తామని అప్పటికి పరిష్కారం కాకపోతే వైఎస్ఆర్సిపి స్టూడెంట్ విభాగం అధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దండయాత్ర కార్యక్రమం చేపడతామన్నారు. వెల్లడించారు.

## మానవ అక్రమ రవాణా వ్యతిరేక పోరాటం లో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: విముక్తి డిమాండ్





**విజయవాడ,జూలై 29 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా నిరోధం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు సి.ఐ.డి డిపార్టుమెంటు చేస్తున్న కృషి అభినందనీయం కాని అక్రమ రవాణా కేసులు లేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఖ్యాతి ని నిలపాలి అంటే భాధితుల రక్షణ, వారి సంక్షేమమే కేంద్రంగా మానవ అక్రమ రవాణా యూనిట్స్ ను బలోపేతం చేసి ట్రాఫికర్స్ కు శిక్షలు పడేలా చేయడంతో పాటు భాదిత మహిళలకు నష్టపరిహారం, పునరావాస సేవలు కూడా మానవ అక్రమ రవాణా యూనిట్స్ ద్వారా అందించాలని విముక్తి - అక్రమ రవాణా భాదిత మహిళల రాష్ట్ర సమాఖ్య అధ్యక్షురాలు అపూర్వ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాట్ సెక్ - ఆంధ్ర ప్రదేశ్ చాప్టర్, విముక్తి,, హెల్ప్, ఆర్ హెడ్స్, మరియు గైడ్ స్వచ్ఛంద సంస్థలు స్థానిక ప్రెస్ క్లబ్ లో మానవ అక్రమ రవాణా భాదిత మహిళలతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం జాతీయ థీమ్ "మానవ అక్రమ రవాణా అనేది ఒక వ్యవస్థీకృత నేరం %-% ఈ దోపిడీని ముగించాలి" అనే స్ఫూర్తితో ఉంది. ట్రాఫికింగ్ అనేది యాదృచ్ఛికంగా ఏ ఒక్కరి ద్వారానో జరిగే నేరం కాదు ు ఇది శక్తివంతమైన క్రిమినల్ నెట్‌వర్క్ ద్వారా లాభాపేక్షతో నడిచే వ్యవస్థ. ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్, సోషల్ మీడియా, నకిలీ ఉద్యోగ ప్రకటనల ద్వారా పేద, అంచున ఉన్న వర్గాల నుండి బాధితులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. అంటూ **2016 నుండి 2022 వరకూ జాతీయ నేర గణాంక శాఖ గణాంకాల ప్రకారం:** ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ల క్రింద 1,396 కేసులు నమోదయ్యాయి, వాటిలో 2,119 బాధితులు రక్షించబడ్డారు. ఇమ్మొరల్ ట్రాఫికింగ్ చట్టం సెక్షన్ల క్రింద 594 కేసులు నమోదై, 771 బాధితులు రక్షించబడ్డారు. మొత్తం కేసుల్లో 887 కేసులు శిక్షలు లేకుండా ముగిశాయి, కేవలం 109 కేసుల్లోనే శిక్షలు విధించబడ్డాయి. మొత్తం గణాంకాల ప్రకారం శిక్షలు పడిన రేటు కేవలం 8% మాత్రమే ఉండటమే న్యాయ వ్యవస్థ లో ఉన్న లోపాలను చూపిస్తుంది.గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో ట్రాఫికింగ్ కేసుల్లో శిక్షలు లేకపోవడం లేదా అత్యల్పంగా ఉండటం వల్ల బాధితుల న్యాయం, రక్షణలో తీవ్ర వైఫల్యాలు ఎదురవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. విముక్తి రాష్ట్ర శాఖ కోశాదికారి లక్ష్మి మాట్లాడుతూ "మనం కలిసికట్టుగా, అత్యవసర చర్యతో స్పందించాలి. మానవ అక్రమ రవాణాను నడిపించే అన్ని రకాల అక్రమ వ్యాపారలను ను ధ్వంసం చేయాలి ు అక్రమ లాభాలను అడ్డగించి, న్యాయ వ్యవస్థను బలోపేతం చేయాలి. నేరస్తులకు తప్పనిసరిగా తగిన శిక్షలు పడితీరాలి." అని నొక్కి చెప్పారు రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కేవలం 13 జిల్లాల్లో మాత్రమే అధికారికంగా మానవ అక్రమ రవాణా నిరోధక యూనిట్లు ఏర్పాటు చేయబడ్డాయి. వీటికి పోలీస్ స్టేషన్ హెూదా ఉన్నప్పటికీ, అవి స్వతంత్రంగా ట్రాఫికింగ్ కేసులను దర్యాప్తు చేయడంలో విఫలమయ్యాయి. అందుకోసం రాష్ట్రంలోని మిగిలిన 13 జిల్లాల్లో కుడా అధికారికంగా మానవ అక్రమ రవాణా నిరోధక యూనిట్లు లు తక్షణమే ఏర్పాటు చేయాలి, అలాగే అన్ని యూనిట్లు పూర్తి స్థాయిలో కేసుల విచారణ, బాధితులకు మద్దతు ఇచ్చేలా అధికారంతో బలోపేతం చేయాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ క్రింది చర్యలు చేపట్టాలని విముక్తి డిమాండ్ చేస్తున్నది: ఏ.హెచ్.టి.యు. లకు స్పష్టమైన అధికారాలు కల్పించాలి తగిన సిబ్బంది, వసతులు, సాంకేతిక పరికరాలు ఇవ్వాలి భాధితుల రక్షణ, వారి సంక్షేమమే కేంద్రంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి నష్టపరిహారం ప్రక్రియను సరళీకరించాలి రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫికింగ్ కేసుల కోసం కేంద్రీకృత ఆన్లైన్ ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి ఈ సమావేశంలో హెల్ప్ సంస్థ కార్యదర్శి నిమ్మరాజు రామమోహన్, ప్రాజెక్ట్ మేనేజర్ వి.భాస్కర్, ఆర్ హెడ్స్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.రామకృష్ణ , గైడ్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సుజాత, విముక్తి నుంచి మెహరున్నీసా, శాంతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## సింగలూరుకు తాగునీటిని కల్పించండి...



**గుడ్లవల్లేరు,జూలై 29 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలం, చంద్రాల శివారు సింగలూరు గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని ఆ గ్రామస్తులు మంగళవారం ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ నాయకత్వాన ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ కు వినతి పత్రాన్ని అందించారు. తమ గ్రామంలోని గ్రామ పంచాయితీ మంచినీటి చెరువుకు రక్షణ లేక పశువులు దిగుతున్నాయని చెప్పారు. ఆ చెరువుకు అధికారులు సర్వే చేయించినట్లు పేర్కొన్నారు. ఆ చెరువుకు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గతంలో బోదె నుంచి కాకుండా కొత్తగా తాగునీటిని చెరువుకు వేరే బోదె నుంచి పంచాయితీ వారు అందిస్తున్నారని తెలిపారు. ఈ బోదెలో పొలం నుంచి వచ్చే మురుగు నీరంతా కలుస్తుందన్నారు. ఆ కారణంగా మంచినీరు కలుషితమైన చెరువులోకి చేరుతుందన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకుని తమ గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కోరారు. గ్రామస్తుల వినతికి స్పందించిన ఎంపీడీఓ చర్యలు చేపట్టి సమస్యా పరిష్కారం వైపు పని చేస్తామని హామి ఇచ్చారు. గ్రామస్తులు ఉద్దంటి నాగ మలేశ్వరరావు, మాచర్ల రమణయ్య, తుమ్మలచర్ల లక్ష్మణరావు, బిట్రా అర్జునరావు, కోట పైడేశ్వరరావు, దోనేపూడి ప్రసాద్, ఆకురాతి హనుమంతరావు, నెమలి రాజా, నందం రమణ, మాచర్ల పెద్దిరాజులు, ఆకురాతి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం చైర్మన్ గా జనసేన నేత కొండి శెట్టి శ్రీనివాసరావు



**ఆగిరిపల్లి, జూలై 29 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం, కృష్ణవరం సహకార సంఘం చైర్మన్ గా కొండిశెట్టి శ్రీనివాసరావు జనసేన పార్టీ తరుపున ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రా మీణ సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, అలాగే రాష్ట్ర ఉప ముఖ్యమ ంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలి యజేశారు.. అలాగే మన ప్రియతమ నాయకులు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి , అలాగే జనసేన నూజివీడు నియోజకవర్గం సమన్వయకర్త బర్మా ఫణి బాబు కృతజ్ఞతలు తెలియ జేశారు... ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్స్ గా పొత్రు.రామారావు ,వీరబత్తిన విశ్రాంతం, సెక్రెటరీ మధు , అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ సంగ రంగారావు , మండల జనసేన ఉపాధ్యక్షులు ముక్కు. మహేష్ ,మాజీ జడ్పీటీసీ గంప. నాగరాజు , జెన్యావుల. రాజశేఖర్ , కోసూరు. సుబ్బారాజు, సూరవరం మాజీ సర్పంచ్ మసిముక్కు.గంగరాజు, గరిక ముక్కు దావీదు, మాజీ సర్పంచులు కృష్ణవరం , కోసూరు. గోపి, చలమల శెట్టి రాంబాబు, పిట్ల విజయ్ బాబు, జన్నావుల అనీల్, జక్కుల రంగారావు, చింత సురేష్, బొడ్డు నాగరాజు, సంక్రాంతి కిషోర్, నూకల విజయ్ బాబు తదితరు కూటమి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## మైలవరంలో మాజీ హెూమ్ శాఖ మంత్రి వసంత పుట్టినరోజు వేడుకలు

● తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి భారీకేక్ కట్ చేసిన లంక లితీష్



**మైలవరం,జూలై 29 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హెూంశాఖ మరియు వ్యవసాయ శాఖ మాజీ మంత్రివర్యులు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు తండ్రి వసంత నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆవరణలో మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి లంక లితీష్ భారీకేక్ కట్ చేసి వసంత నాగేశ్వరరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.హెూంశాఖ మరియు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వసంత నాగేశ్వరరావు అందించిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గరుడ పంచమి సందర్భంగా పంచామృతాలతో స్వామి వారికి అభిషేకం



**హనుమాన్ జంక్షన్,జూలై 29 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో మంగళవారం ఉదయం గరుడ పంచమి సందర్భంగా గరుడాల వారికి పంచామృతాలతో అభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని అరుణ బాబు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రధాన అర్చకులు చక్రావాదానుల సీతారామ చార్యులు కు అందించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## పెనుమల్లిలో పొలం పిలుస్తోంది




**పెడన,జూలై 29 (వార్తాప్రభ) :** పెడన మండలం పెనుమల్లి లోపొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడమైంది.విత్తిన 20-25 రోజుల మధ్య పొలం లో ఉదా వంటి కలుపు జాతి మొక్కలు ఉన్నప్పుడు ఎకరానికి 400మీ. లీ. సైహైలో పాప్ బ్యూటైలు 10శాతం (క్లిన్చర్) 200 లీటరు నీటి లో కలిపి పిచికారిచేయాలని మండల వ్యవసాయ అధికారి జెన్నీరైతులకు సూచించారు. గడ్డి జాతి వెడల్పుఆకుల జాతి కలుపు ఉంటే ఎకరానికి 100మీ.లీ బిస్ పైరీబాక్ సోడియం (నామినిగోల్డ్) 200 లీటరు నీటిలో పిచికారుచేయాలి అని సూచించారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో 200 మంది భక్తులకు అన్న సమారాధన



**హనుమాన్ జంక్షన్,జూలై 29 (వార్తాప్రభ) :** శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం పురస్కరించుకొని 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణకు గావించారు. ఈ అన్నదాన వితరణకు పి సందీప్ దివిజ వడల చిరంజీవి హన్విక U.S.A వీరు అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ పితాని తారకేశ్వరరావు , వేమూరి శ్రీనివాసరావు ఆలయ సిబ్బంది అర్చకులు సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు

## ఆశాజ్యోతి కి డస్ట్ బిన్ లు అందించిన హనుమాన్ జంక్షన్ మానవత




**హనుమాన్ జంక్షన్,జూలై 29 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లోని ఆశాజ్యోతి వికలాంగుల పాటశాల కు మంగళవారం ఉదయం డస్ట్ బిన్ లను ఆశాజ్యోతి ఫౌండర్ మరీదు వెంకట స్వామి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, ప్రెసిడెంట్ బాణాల నరసింహారావు, సెక్రెటరీ పాబోలు గణేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి జే. వి. వి, సత్యన్నారాయణ,నారగాని కొండలరావు,వడ్డి రాజేశ్వరరావు,కూరేళ్ళ సుబ్బాచారి,చెక్కా సుబ్బారావు , గోళ్ళ మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఫలహార బండి ఊరేగింపు

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



**కీసర, ధమ్మాయిగూడ, జూలై 29:(వార్తా ప్రభ)**అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.శ్రావణమాసం సందర్భంగా సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈగ రాజు ముదిరాజ్ ఇంటి వద్ద నుంచి పోతరాజుల విన్యాసాలు,యువకుల నృత్యాలతో ఉత్సాహంగా ఊరేగింపు సాగింది.ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్,దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు,మాజీ కౌన్సిలర్,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్,అధ్యక్షులు పోతురాజు రాములు,ప్రధాన కార్యదర్శి ఈగ రాజు ముదిరాజ్, కోశాధికారి గొల్లూరి రాజు,కుత్తాడి గోపీనాథ్,మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షులు సురకంటి శ్రీకాంత్ రెడ్డి,పోలు సాయి గౌడ్, దమ్మాయిగూడ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కందాడి శ్రావణ్ రెడ్డి,ఉపాధ్యక్షులు మణి గౌడ్,ప్రజా ప్రతినిధులు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నాడు 45 నేడు 18

**బోసిపోతున్న కలగర ప్రాథమికోన్నత పాఠశాల**



**విస్సన్నపేట జూలై 29, (వార్తాప్రభ ప్రతినిధి)** కలగర గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల 45 మంది విద్యార్థులతో సౌభాగ్యమానంగా ఉండే స్థితి నుండి నేడు బోసిపోయే పరిస్థితికి వచ్చిందని జిల్లా బిజెపి నాయకులు ఎన్ సూరిబాబు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నైనానందకరమైన రంగురంగుల బొమ్మలతో విజ్ఞానాన్ని వికాసాన్ని అందిస్తున్నాయన్నారు. 2024-20 25 విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతి ఇద్దరూ, రెండవ తరగతి ఎనిమిది మంది, మూడో తరగతి ముగ్గురు, నాలుగవ తరగతి ఒకటి, ఫిఫ్త్ క్లాస్ ముగ్గురు, ఆరవ తరగతి 12 మంది, ఏడవ తరగతి ఎనిమిది మంది, 8వ తరగతి ఎనిమిది మంది విద్యార్థులు వేరసి 45 మంది విద్యను అభ్యసిస్తూ ఉండగా కొత్తగా వచ్చిన జీవో ప్రకారం 6,7,8 తరగతుల విద్యార్థులను పుట్రెల మరియు నరసాపురం హై స్కూల్ లకు ప్రభుత్వ పరంగా బదిలీపై పంపించేందుకు ఆదేశాలు రావడం జరిగిందని చెప్పారు. వాహన సౌకర్యం ఉండటంతో మండల కేంద్రంలో పలు ప్రైవేట్ పాఠశాలలకు వలస వెళ్లడం జరిగిందని నూతన జీవో వల్ల విద్యార్థులకు మేలు ఎంత జరిగిందో తెలియదు గానీ ఎక్కువ పేద కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పడానికి కలగర గ్రామం ఉదాహరణ అన్నారు. లక్షల రూపాయల భవనాలు నిరుపయోగం అయ్యాయని నేటి విద్యా సంవత్సరంలో ఒకటవ తరగతి ముగ్గురు రెండవ తరగతి ముగ్గురు మూడవ తరగతి ఎనిమిది మంది ఐదవ తరగతి ఒకళ్ళు మొత్తం 18 మంది పాఠశాల నందు ఉన్నారన్నారు. నాడు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండే పాఠశాల నేడు ఒక్కరే విద్యను బోధించడం జరుగుతుందన్నారు. దీనికి తోడు బడికి రాని విద్యార్థులను వారి గృహాలకు వెళ్లి పిలుసుకొని రావాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. మొక్కగా వంగనిది మాను అయ్యాక వంగే పరిస్థితి లేదన్న సంగతి సర్వత్ర తెలిసిందేనని బాలల బంగారు భవిష్యత్తు ముఖ్యమని ఒక విద్యార్థి చదువు కొరకు ఒక ట్రైను నడిపినట్లు తాను యూట్యూబ్ లో చూశానని గ్రామసభ ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీలను పిలిచి అందరి అభిప్రాయాలు తీసుకొని ఉంటే కలగర పాఠశాలకు ఈ దుస్థితి వచ్చేది కాదు అన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన గ్రామ సచివాలయాలు కొన్నిచోట నిర్మాణాలు పూర్తి కాక ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయిందని ప్రస్తుత ప్రభుత్వంలో దశాబ్దాలకు తో నిర్మాణమైన ప్రభుత్వ పాఠశాలల తరగతి గదులు ఖాళీగా ఉంటున్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు.

# జడ్పీ పాఠశాల భవన సముదాయాన్ని ప్రారంభించిన ఎం ఎల్ ఎ

**పెడన జూలై 29, (వార్తాప్రభ ప్రతినిధి)**పెడన మండలం పెనుమల్లి గ్రామం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 60 లక్షలు విలువగల అదనపు తరగతుల నూతనభవన ప్రారంభోత్సవకార్యక్రమం లో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.ఈసందర్భంగా పేరెంట్స్కమిటీ చైర్మన్ కాట్రగడ్డ నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు అర్జా నగేష్ శలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ సమ్మెట శివరామ్ ప్రసాద్ గరికపాటి చిన్నా శొంఠి రాము ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్దులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నాగుల పంచమి వేడుకలు

- అధిక సంఖ్యలో తరలివచ్చి పుట్టకు పాలు పోసిన భక్తులు
- శ్రావణమాసం సందర్భంగా తుల్జా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు







**జగద్గిరిగుట్ట జూలై 29, (వార్తాప్రభ) :** తెలంగాణ వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట కొండపై తుల్జా భవాని ఆలయ సమీపంలో ఉన్న పుట్టకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పాలు పోశారు. నాగుల పంచమిని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. శ్రావణ మాసంలో శుక్ల పక్ష పంచమి నాడు వచ్చే ఈ పండుగను నాగదేవత ఆశీస్సుల కోసం నిర్వహించడం ఆనవాయితి, తెల్లవారుజాము నుంచే భక్తులు, ముఖ్యంగా మహిళలు, పుట్టకు పాలు పోయడానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనేక మంది భక్తులు పుట్టల వద్దకు వచ్చి నాగదేవతకు విశేష పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు, చిమ్మిలి, చలిమిడి, అరటిపళ్ళు, పూలు, పసుపు, కుంకుమ, నైవేద్యాలను సమర్పించారు. శ్రావణమాసం కావడంతో పుట్ట సమీపంలో ఉన్నటువంటి తుల్జా భవాని అమ్మవారి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

**నాగుల పంచమి పండుగ ప్రాముఖ్యత** నాగుల పంచమి హిందూ ధర్మంలో ఒక ముఖ్యమైన పండుగ. సర్పాలను దైవంగా పూజించడం వల్ల సకల దోషాలు తొలగిపోతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని నమ్మకం. ఈ పండుగ ప్రకృతితో మానవుడికున్న సంబంధానికి, సర్పాలను రక్షించాల్సిన అవసరానికి ప్రతీకగా కూడా నిలుస్తుంది.

# తెలంగాణ స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు గ్రహీత ఎస్ ఎస్ వి ప్రసాద్ కు ఘన సన్మానం




**కాప్రా,జూలై 29:(వార్తా ప్రభ)** అసరా సర్కిల్ కమిటీ కాప్రా సర్కిల్ వన్ జిహెచ్ఎంసి హైదరాబాద్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఈసీ నగర్ చర్లపల్లి సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో ఈనెల 23 వ తారీకు రోజున సర్వ సభ్య సమావేశం నిర్వహించగా అందుకు ప్రెసిడెంట్ వరప్రసాద్ స్వాగతం పలుకగా వైస్ ప్రెసిడెంట్ డా”జి నాగేశ్వరరావు సీనియర్ సిటిజన్స్ కావలసిన, వారు అడిగిన సమస్యలను సామరస్యంగా పరిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, జిహెచ్ఎంసి సెంట్రల్ కమిటీ సభ్యులు హాజరై తెలంగాణ స్పోర్ట్స్ ఐకాన్ అవార్డు గ్రహీత అయినటువంటి ఎస్ఎస్ వి ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వాలీబాల్ ఆటలు ఎన్నో టోర్నమెంట్స్ నిర్వహించి కోచ్ గా, రిఫరల్ గా, మేనేజర్ గా వ్యవహరించిన ఎస్ ఎస్ వి ప్రసాద్ ను పేరు ప్రఖ్యాతలు పొందాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ మీ అందరి సమక్షంలో ఈ సత్కారం నాకెంతో గొప్పగా జరగడం సంతోషం కల్పించిందని మీలాంటి అతిరథుల చేతుల మీదుగా నాకు సన్మానం జరగడం నాకు చాలా ఆనందంగా ఉందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అందరికీ పేరుపేరునా ఆసరా కమిటీ సభ్యులకు మరియు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులకు మరియు జిహెచ్ఎంసి సెంట్రల్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు సీ.ఎన్. రావు, రాజేశ్వరరావు, జి.నాగేశ్వరరావు, జీ.వి నారాయణ, ఎల్లారెడ్డి, తదితరులు హాజరై ఎస్ ఎస్ వి ప్రసాద్ ను అభినందించారు.

# 18వ వార్షిక అత్యవసర మహాసభకు గొర్రెల కాపరులు అందరూ హాజరు కావాలి

***గొర్రెల కాపరుల సంక్షేమ సంఘు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ పిలుపు***



**కరీంనగర్ , జూలై 29, (వార్తాప్రభ ప్రతినిధి)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జూలై 31,గురువారం రోజున ఉదయం 11 గంటలకు జగిత్యాల రోడ్డులో గల ఇందిరా ఫంక్షన్ హాల్ నందు 18వ వార్షిక అత్యవసర మహాసభను నిర్వహిస్తున్నారు. ఇట్టి మహాసభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గొర్రెల కాపరులు అందరూ హాజరు కావాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. ఈ వార్షిక మహాసభ ముఖ్య ఎజెండా అంశాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి కొత్తగా ఏర్పడిన జిల్లాలకు గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్లను ఏర్పాటు చేస్తూ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం ఫిక్స్ డిపాజిట్ లను, ఇంట్రెస్ట్ డబ్బులను ఏ జిల్లాకు ఆ జిల్లాకు పంచే ప్రక్రియను మొదలుపెట్టడం. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశంగా చెప్పబడుచున్నదని, మరి ఇలాంటి సమావేశం ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కి, పెద్దపల్లి జిల్లా పశు వైద్యాధికారి బి శంకర్ గార్లకు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. గతంలో కరీంనగర్ జిల్లా ఎన్నికలు జరుపుకోవడానికి ప్రత్యేక నివేదిక తయారు చేసుకొని ఎన్నికలకు సమాయాతం అవుతున్న సమయంలో మిగతా జిల్లాల యొక్క స్థితిగతులను ఆ జిల్లాల ఆర్థిక పరిస్థితులను పరిష్కరించకుండా ఎన్నికలకు వెళ్ళినట్లయితే ఎన్నికల కెళ్లే సంఘం పేరుమీదనే మిగతా జిల్లాల ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల ఫిక్స్ డిపాజిట్ లను వాటా సంబంధించినటువంటి డబ్బులు ఆ సంఘం పేరు మీదనే ఉండడం మూలంగా ఆ సంఘానికే పూర్తిగా అట్టి ఆర్థికపరమైనటువంటి హక్కులు కలిగి ఉంటాయని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం పెద్దపల్లి కలెక్టర్ గారి దృష్టికి పెద్దపల్లి జిల్లా పశువైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లిన పిదపనే సంబంధిత అధికారులకు లేఖలు రాస్తూ పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన పూర్తి ఆర్థిక పరిస్థితుల, భౌతిక పరిస్థితులను పరిష్కరించిన తర్వాతనే ఎన్నికలు జరుపుకోవాలని కలెక్టర్ గారు చొరవ తీసుకొని రాష్ట్ర సమైక్య మేనేజింగ్ డైరెక్టర్ కు, కరీంనగర్ జిల్లా కలెక్టర్ గార్లకు లేఖలు రాయడం జరిగింది. ఆ లేఖల మూలంగానే ఈరోజు జరుగుతున్న ప్రక్రియ, పెద్దపల్లి జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక చొరవతో 18 వార్షిక అత్యవసర మహాసభ నిర్వహించడానికి కారకులైన పెద్దపల్లి కలెక్టర్ కి మరియు జిల్లా పశువైద్యాధికారికి గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్మార్ మలేష్ యాదవ్, చిలారపు పర్వతాలు యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు వేల్పుల నాగరాజ్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కాల్వ మల్లేశం యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాత రాజ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మన్ యాదవులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే గాంధీ సహకారంతో డివిజన్ లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులతో కలిసి కార్పోరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ పాదయాత్ర**



**శేరిలింగంపల్లి,జులై 29 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని దత్త సాయి నగర్ కాలనీలో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి పలు శాఖల సంబంధిత అధికారులు,కాలనీ వాసులు స్థానిక నాయకులతో కలసి పాదయాత్ర చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్.ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ దత్త సాయి నగర్ కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి పాదయాత్ర చేయడం జరిగినది అని,దత్త సాయి నగర్ కాలనీలో తలెత్తినటువంటి డ్రైనేజీ సమస్యలను స్వయంగా పర్యటించి పరిశీలంచడం జరిగినది అని,అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగినదని,దత్త సాయి నగర్ కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, దత్త సాయి నగర్ కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,పీఏసి ఛైర్మెన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో,డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి పలు శాఖల సంబంధిత అధికారులు,దత్త సాయి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, రవికృష్ణ,మారుతి,ఎంవి రమణ, సంగారెడ్డి,రామారెడ్డి,ఫణి, చౌదరి, రాంబాబు,నవీన్,రంగరాజు ,సత్యనారాయణ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# సుందిళ్ల గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్!!

- సోషల్ రెస్పాన్సిబిలిటీలో సింగరేణి ముందు వరసలో
- వర్షాకాలం నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ఎంతో అవసరం
- సింగరేణి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 29 (వార్తాప్రభ ప్రతినిధి)**సుందిళ్ల గ్రామంలో మంగళవారం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ క్యాంప్ ప్రారంభించిన సింగరేణి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ మాట్లాడారు. సోషల్ రెస్పాన్సిబిలిటీలో సింగరేణి ముందు వరసలో నిలుస్తున్నదని తెలిపారు. సింగరేణి ప్రభావిత గ్రామాల్లో ప్రతి నెల ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి అని సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన ఎంతో అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఆంజనేయ ప్రసాద్, అడిషనల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంబిక, డాక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిలర్ అరెస్ట్!!

***10 లక్షలు కావాలని బెదిరింపు కాల్స్ ఫోన్ దమ్కీ ఫిర్యాదుపై పోలీస్ నిఘా***




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 29 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన యాదనవేణి తిరుపతి అనే వ్యక్తి ఇద్దరు వ్యాపారులకు ఫోన్ చేసి పది లక్షల రూపాయలు ఇవ్వాలని బ్లాక్ మెయిలింగ్ బెదిరింపు డిమాండ్ చేశాడని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీసులు వల పన్ని నిందితున్ని పట్టుకొని మంగళవారం అరెస్టు చూపారు. ఈజీ మనీ కోసం ఈ విధంగా నిందితుడు బెదిరింపు కాల్స్ చేశాడని స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి ప్రకటనలో వివరాలను వెల్లడించారు. హమాలి పని చేసుకునే తిరుపతిపై ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి పట్టుకొని రిమాండుకు తరలించినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సింగరేణికి ఒకే ఒక్కడు!!

- కొండంత లక్ష్యం చిటికెలో పూర్తి
- 20వేల మొక్కలు నాటిన సిఎండి
- బలా బల రామ్ అని చప్పట్లతో ప్రశంసలు
- రికార్డుల మోత మోగిస్తున్న హరిత పక్షపాతి





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 29 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణికి ఒకే ఒక్కడుగా రికార్డుల మోత మోగిస్తున్నడు హరిత పక్షపాతి. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తన పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెంలోని ఓపెన్ కాస్ట్ గనులపై తన స్వహస్తాలతో 225 మొక్కలు నాటి సింగరేణి వ్యాప్తంగా 20వేల మొక్కలు నాటిన రికార్డును సొంతం చేసుకున్నారు. బలా బల రామ్ అని చప్పట్లతో ప్రశంసలు కురిపిస్తున్నారు సింగరేణి అధికారులు, ప్రజలు. అతిపెద్ద లక్ష్యాన్ని సైతం సునాయాసంగా తన స్వహస్తాలతో పూర్తిచేసి దేశంలోనే అత్యంత అరుదైన రికార్డును సొంతం చేసుకోవడం పట్ల సింగరేణి వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ట్రీ మ్యాన్ ఆఫ్ సింగరేణిగా కీర్తింపబడుతున్న నాయక పుట్టినరోజు వేడుకలు రికార్డును సొంతం చేసుకోవడం కొసమెరుపు.

# ఎడిటోరియల్

## టీడీపీ రెడ్ బుక్ కి కౌంటర్ గా వైసీపీ యాప్!

ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది అని వైసీపీ నేతలు గత పదనాలుగు నెలలుగా విపరీతంగా ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. తమ పార్టీకి చెందిన నేతల మీద కేసులు అరెస్టులు జైళ్ళలో నిర్బంధాలు ఇవన్నీ రెడ్ బుక్ రాజ్యాంగం మేరకే జరుగుతున్నాయని వైసీపీ చెబుతూ వస్తోంది. ఇక గ్రౌండ్ లెవెల్ లో పార్టీ క్యాడర్ మీద స్థానిక నాయకుల మీద వేధింపులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని కూడా ఫిర్యాదు చేస్తోంది. అయితే ఇపుడు వైసీపీ కూడా రెడ్ బుక్ కాదు కానీ కౌంటర్ అన్నట్లుగా ఒక కొత్త యాప్ ని తీసుకుని వస్తోంది. ఈ విషయాన్ని జగన్ పీఏసీ సమావేశంలో ప్రకటించారు. వైసీపీలో ఉన్న క్యాడర్ కానీ లీడర్లు కానీ తాము అధికారుల వల్ల పోలీసుల వల్ల లేక ఏ నాయకుడి వల్ల అయినా ఇబ్బందులు పడుతున్నట్లుగా ఉంటే కనుక వైసీపీ కొత్తగా తీసుకుని వస్తున్న యాప్ లో మొత్తం వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. వీలుంటే వీడియో ఆడియో క్లిప్పింగ్స్ ని కూడా పొందుపరచాల్సి ఉంటుంది. ఇలా ఫిర్యాదు చేసిన చేసి బటన్ నొక్కితే ఆ యాప్ లోని ఫిర్యాదు కాస్తా వెంటనే వైసీపీ డిజిటల్ లైబ్రరీలో నమోదు అవుతుంది. అలా పార్టీ కేంద్ర కార్యాలయనికి ఆ ఫిర్యాదు చేరుతుంది. పీఏసీ సమావేశంలో ఈ యాప్ గురించి చెబుతూ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు విత్తుని నాటారని అది వృక్షం అవుతోందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీని వేధించిన ఒక్కొక్కరిని చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. డిజిటల్ లైబ్రరీలో పొందుపరచిన ప్రతీ ఫిర్యాదుని బయటకు తీసి బాధితులకు న్యాయం చేస్తామని అన్నారు ఈ విషయంలో ఎక్కడా తగ్గేది ఉండదని అన్నారు ఎందుకంటే ఈ కల్చర్ ని టీడీపీ తీసుకుని వచ్చింది కాబట్టి వారే బాధ్యులు అవుతారని కూడా స్పష్టం చేశారు. ఇక ఏపీలో రాజకీయాలు చూస్తుంటే అధికారం కోరుతోంది ప్రతీకారాల కోసమేనా అన్న చర్చ అయితే ఉంది. వారు చేశారని వీరు వీరు చేశారని వారు రివెంజ్ పాలిటిక్స్ కి తెర లేపుతున్నారు అని అంటున్నారు. అయితే తాము మంచిగా ఉంటే రెచ్చగొడుతున్నారు అని వైసీపీ నేతలు అంటున్నారు. తమ ప్రమేయం లేకుండానే కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని అంటున్నారు. అందుకే తాము తీసుకుని రాబోతున్న యాప్ పవర్ ఫుల్ గా వర్క్ చేస్తుందని ముందే చెబుతున్నారు. ఏపీలో ఎలా చూసుకున్నా మరో నాలుగేళ్ళ వరకూ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. అయితే ఇంతకాలం తట్టుకుని వైసీపీ వారు రాజకీయం చేయాలి. అందుకే గతంలో జగన్ పదే పదే వారికి ఒకటే చెబుతూ వచ్చారు. మీరే ఒక బుక్ ని పెట్టుకుని వేధించిన వారి వివరాలు రాయాలని కోరారు అయితే అది అంత వర్కౌట్ అయినట్లుగా లేదని అంటున్నారు. పైగా మరింతంగా వేధింపులు పెరిగాయనై క్యాడర్ గోల పెడుతోంది.

## స్మార్ట్ మీటర్లు తొలగించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ.



**జగ్గయ్యపేట జులై 29 (వార్తప్రభ)** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించేలా ఆదాని విద్యుత్తుస్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారాలు మోపుతున్నారని మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కోటా కృష్ణ అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట, సాయి నగర్ లలో మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట కృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కూడా బిజెపి మాటలు విని ఇళ్లకు విద్యుత్తుస్మార్ట్ మీటర్లు బిగించారని దీంతో ప్రజలందరూ వైసీపీని సాగరంపారని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మంత్రి నారా లోకేష్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగిస్తే తిరస్కరించాలని, పగలగొట్టాలని అన్నారని నేడు మరలా బిజెపి మాటలు విని స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నారని, స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని రద్దు చేయకుండా వాటిని కొనసాగించటం రాష్ట్ర ప్రజలను మోసం చేయటమేనని అన్నారు. విద్యుత్ బారాలను తగ్గిస్తామని గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని కానీ సంవత్సరంలో 15,485 కోట్ల రూపాయలు అదనంగా సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారాన్నిమోపారన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించడం వలన ఆటోనగర్ లోని చిన్న పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఉందని, చిన్న వ్యాపారస్తులు దెబ్బతింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ బిల్లులు ఆన్లైన్లో పంపడం వలన బిల్లులకు జవాబుదారీతనం ఉండదన్నారు. పాత మీటర్లను కొనసాగిస్తూ, పాత రీడింగ్ విధానాన్ని అమలు చేయాలని అదాని స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, నాయకులు కోటా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉండిపో లోకంలో



మల్లెపూల మాలగా
ఎల్లరి మదిని గుర్తుగా
ఉండిపో లోకంలో
పల్లెసీమ సాక్షిగా
జీవితాన గొప్పగా
మనసంతా తృప్తిగా
ఉండిపో లోకంలో
అందరితో ప్రేమగా
సాధనలో ఓర్పుగా
పదిమందికి మెప్పుగా
ఉండిపో లోకంలో
అన్నిటిలో నేర్పుగా
గుణంలోన మేటిగా
తెలివిలోన సాటిగా
ఉండిపో లోకంలో
పోటీలో ధీటుగా
మాటలోన మృదువుగా
ఖర్చులోన పొదుపుగా
ఉండిపో లోకంలో
వినయంతో అదుపుగా
ఆపదలో మేలుగా
అవసరాన వీలుగా
ఉండిపో లోకంలో
సేవలోన ముందుగా
అభాగ్యులకు అండగా
వీలైతే కొండగా
ఉండిపో లోకంలో
ఆశ్రయ దుర్గంగా
తీర్పులో న్యాయంగా
విజయమే ధ్యేయంగా
ఉండిపో లోకంలో
నలుగురికి సాయంగా

**గద్వాల సోమన్న,**
9966414580

# వైసీపీకి బాషి సేవలు ప్రశంసనీయం

- బాషి పుట్టినరోజు వేడుకల్లో వైసీపీ ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి
- ఘనంగా బాషి జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ, జూలై 29:** (వార్తా ప్రభ ప్రతినిధి)వైసీపీకి బాషి సేవలు ప్రశంసనీయమని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వల్లి కొనియాడారు. మంగళవారం వించి పేటలోని వైసిపి కార్యాలయంలో 54 డివిజన్ మైనార్టీ నాయకులు షేక్ హసన్ భాష (బాషి) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాషి ని పలువురు నాయకులు శాలువాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలలో వైసీపీకి ప్రజాధరణ పెరిగేలా భాషి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో బాషి మంచి ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ప్రజా కాపునాడు పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి కర్రి గౌరీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న బాషికి భవిష్యత్తులో మంచి ఉన్నత పదవి రావాలని ఆకాంక్షించారు. సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు తాడిచెట్టి నాగేశ్వరరావు (చిన్న బాబు) మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ కృషి చేసే బాషి కి మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవర సురేష్, శంకర నాయుడు, వీ. కళ్యాణ్, మున్వర్ భాషా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం.

## ఒక మహిళ, నలుగురు మైనర్లు తో సహా 10 మంది అరెస్టు.





**మచిలీపట్నం జూలై 29, (వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి జిల్లా పోలీసులు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నం చిలకలపూడి పోలీసులు స్టేషన్ పరిధిలో మాచవరం మెట్టు డొంక రోడ్డు వద్ద సోమవారం తనిఖీలు నిర్వహించి గంజాయి ను పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి 6 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒక మహిళ నలుగురు మైనర్ బాలురు ఉండటం గమనార్హం. మచిలీపట్నం డి.ఎస్.పి సిహెచ్ రాజా తెలిపిన వివరాలు ప్రకారం. చిలకలపూడి ఎస్సై సుబ్రమణ్యం కు గంజాయి రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో మాచవరం డొంక రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహించగా 6 కేజీల గంజాయి తో కొంతమంది వ్యక్తులు పట్టుబడ్డారని తెలిపారు. నిందితుల వద్ద లభ్యమైన గంజాయిని సీజ్ చేశారు. నిందితులను అదుపులోకి తీసుకొని లోతుగా విచారణ చేయగా మరి కొంతమంది నిందితులుగా పోలీసులు గుర్తించారు. ఒక మహిళ, నలుగురు మైనర్ ల తో సహా 10 మందిని అదుపులోకి తీసుకొని మహిళతో సహా 6 గురు ను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామని, నలుగురు మైనర్ బాలురను విశాఖపట్నం జువైనల్ హోమ్ కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. కాగా మచిలీపట్నం నగరంలో చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి వినియోగం, అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూర్చడానికి చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధి ఇటీవల గంజాయ్ కేసులలో దాదాపు 20 మంది గంజాయి గాళ్లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఉన్నతాధికారులు చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో మరింతగా తనిఖీలు నిర్వహించి గంజాయి పై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే పోలీసులు అరెస్టు చేసిన నిందితుల కుటుంబ సభ్యుల ఆరోపణలు మరొక విధంగా ఉన్నాయి. తమ పిల్లలు గంజాయి కి అలవాటు పడ్డారే గాని గంజాయి అమ్మడం లేదని, పోలీసులు కావాలనే అక్రమ కేసును బనాయించారని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేపట్టాలని బాధితుల కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# మున్సిపల్ మెయిన్ పార్క్ లో దాతలు ఇచ్చిన మహిళల జిమ్ ని ప్రారంభించండి.

## 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ







**మచిలీపట్నం :జూలై 29, (వార్తాప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగర కార్పొరేషన్ మెయిన్ పార్కులో హైదరాబాద్ దివిస్ లాబరేటరీ వారు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన మహిళా జిమ్ ను తక్షణమే ప్రారంభించాలని 15 డివిజన్ మాజీ కౌన్సిలర్, మున్సిపల్ మాజీ ఉప ప్రతిపక్ష నాయకురాలు లంకిశెట్టి వనజ డిమాండ్ చేశారు. మంగళవారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చిన అధికారులు, పాలకవర్గం స్పందించకపోవడం అత్యంత సోచనీయమని వనజ విమర్శించారు. లక్షల రూపాయలతో దాతలు ముందుకు వస్తే తక్షణమే స్వాగతించవలసిన అధికారులు నిమ్మకు నీరత్తనట్లుగా వ్యవహారించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. పార్కుకి వచ్చే సందర్శకులు విమర్శలు అధికారులు వినపడటం లేదా అని వనజ ప్రశ్నించారు. మచిలీపట్నం పాలకవర్గం రాజీనామా చేయటం ఉత్తమ మార్గం అని ఆమె అన్నారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య భవనానికి యూనియన్ బ్యాంకు వారు 40 కోట్ల రూపాయలు ఇస్తామంటే స్పందించని మచిలీపట్నం పాలకవర్గం, దివిస్ లాబరేటరీ వారు లక్షల రూపాయలతో జిమ్ము నిర్మించి ఇస్తే ప్రారంభించలేని పాలకవర్గం ఎందుకు అని ఆమె ప్రశ్నించారు. స్థానిక కోనేరు సెంటర్ లో మహిళలు కు టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సుదీర్ఘంగా ఉన్న సమస్యను పరిష్కరించడంలో పాలకవర్గం విఫలమైందని ఆమె అన్నారు. గత పది సంవత్సరాలుగా మచిలీపట్నంలో రోజు విడిచి రోజు కేవలం అరగంట మంచినీరు ఇవ్వటం వలన మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆమె అన్నారు. పెరిగిన జనాభా దృష్ట్యా మచిలీపట్నానికి మరో అదనపు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి మరియు మచిలీపట్నం ప్రధాన మున్సిపల్ పార్కులోని మహిళల జిమ్ ని ప్రారంభించడానికి నగర కార్పొరేషన్ ద్వారా తగిన చర్యలు తీసుకోవాలని తగిన ఆదేశాలు ఇవ్వాలని లంకిశెట్టి వనజ కోరారు. జిమ్ములో బిగించిన సామాగ్రి ఎండకు ఎండి వానకు తడిసి ప్రారంభం కాకముందే పాడైపోయే ప్రమాదం ఉందని, తక్షణమే మహిళా జిమ్ కి షెడ్ కూడా ఏర్పాటు చేయాలని వనజ నగర కమీషనర్ ని కోరారు

## డాక్టర్ ఎన్టిటిపిఎస్ లో ఉచిత వైద్యశిబిరం



**ఇబ్రహీంపట్నం, జూలై 29(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్ర బి.కాలనీ ఆడిటోరియం లో మంగళవారం నాడు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. చీఫ్ ఇంజినీర్ పి. శివ రామాంజనేయులు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా చీఫ్ ఇంజినీర్ పి. శివ రామాంజనేయులు మాట్లాడుతూ ఆరోగ్యమేమహాబాగ్యం, 40 సంవత్సరములు దాటిన వారందరు తప్పనిసరిగా వైద్యపరీక్షలు జేయించుకోవాలి, వ్యాధులు సోకకుండ ముందస్తు జాగ్రత్తచర్యలు తీసుకోవాలి. సరిఅయిన వ్యాయమం, పౌష్ఠికాహారం తీసుకోవటం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, శారీరక, మానసిక, సాంఘీక, ఆధ్యాత్మిక ఆరోగ్యాల పట్ల అప్రమతతో వుండాలి. మంచి ఆహారపు అలవాట్లు కసరత్తులు, వ్యాయమాలు చేసి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని. కళ్ళు ప్రపంచానికి వాకిళ్ళు. కంటి చూపు లేనట్లయితె ఈ వెలుగులలోకం చీకటై పోతుంని తెలిపారు. ఈ కార్యక్రమములో చీఫ్ ఇంజనీర్ శిక్షణసంస్థ బి. శ్రీధర్, పర్యవేక్షక ఇంజనీర్స్ డా.యన్.టి.టి.పి.యస్ కె.వి. నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, కృష్ణారావు, బాలకృష్ణ, డీప్యూటీ సెక్రటరీ పి. శ్రీదేవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ వాసుదేవరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## హృద్రోగం తో బాధపడుతున్న బాలుడికి రూ 8 లక్షల ఎల్. ఓ. సీ అందజేత

**విజయవాడ పశ్చిమ జూలై 29** :(వార్తా ప్రభ ప్రతినిధి)కూటమి నేతలతో కలిసి అందించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ 50 వ డివిజన్ గొల్లపాలెం గట్టు ప్రాంతానికి చెందిన బాలుడు గొల్తి హేమ సాయి (13 ) కు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,కూటమి నేతలతో కలిసి ఎల్ .ఓ. సీ ను అందజేశారు.. చిన్నారి హేమ సాయి పుట్టుకతో హృద్రోగం తో బాధపడుతున్నాడు. తనకి గుండె వాల్వ్ రీప్లేస్మెంట్ సర్జరీ చేయాలని



వైద్యులు తెలపడంతో బీజేపీ నాయకులు అవ్వారు బుల్లబ్బాయిఎల్. ఓ .సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తుచేశారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన రూ 8 లక్షల 2 వేల ఎల్. ఓ. సీ ను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు.. త్వరితగతిన ఎల్. ఓ. సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా కు బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు .. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు కొప్పుల గంగాధర్, మైలవరపు కృష్ణ, అవ్వారు బుల్లబ్బాయి, భాను, గణేష్ ,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు కొల్లి దుర్గారావు, లక్ష్మి ప్రసన్న, సుహాసిని తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులు తమ జీవితాన్ని అందంగా మలుచుకోవాలి.

### డ్రగ్స్, గంజాయి లకు జీవితాలను పాడు చేసుకోకండి.......సబ్ జైల్ సూపరిండెంట్ పి. రమేష్.



**మచిలీపట్నం జూలై 29, (వార్తాప్రభ ప్రతినిధి)** విద్యార్థులు తమ భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవాలని డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు బానిసలు కాకూడదని మచిలీపట్నం సబ్ జైలు సూపరిండెంట్, పి. రమేష్ అన్నారు. మంగళవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ నందు గల ఆదిత్య డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు, ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మచిలీపట్నం సబ్ జైలు సూపరిండెంట్, పి. రమేష్ మాట్లాడుతూ ఇటీవల 30 సంవత్సరాల లోపు యువత నేరాలు చేసి జైలు పాలవడం దురదృష్టకరం అన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు లోనైనవారు చట్టరీత్యా శిక్షార్హులు అన్నారు. తల్లితండ్రులు ఎంతో ఆశతో తమ పిల్లలను చదివిస్తున్నారని, తల్లితండ్రుల ఆశలను పిల్లలు వమ్ము చేయవద్దు అన్నారు. లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్న ఒక యువకుడు తాను చేసిన నేరానికి జైలు పాలై పశ్చాత్తాపంతో జైలులో గడపడం తాను కళ్ళారా చూస్తున్నాను అన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ ర్యాగింగ్ పెనుభూతానికి విద్యార్థులు దూరంగా ఉండాలి అన్నారు. తమతో చదువుకునే వారందరిపై సోదర, సోదరీమణుల ప్రేమ చూపించాలి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుంది అన్నారు. విద్యార్థులు ఆశయంతో ముందుకు సాగి ఉన్నత లక్ష్యాలను సాధించాలి అన్నారు. సమావేశం అనంతరం మచిలీపట్నం సబ్ జైల్ సూపర్డెంట్, పి. రమేష్ విద్యార్థులతో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, ముదిగొండ శాస్త్రి,అసీం బేగ్, పి. వి. ఫణి కుమార్, ఆదిత్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, వెలి వెంటి నరసింహారావు, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ సచివాలయ మహిళా పోలీస్, మట్టా ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## పాతపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**చేజర్ల జూలై 29 (వార్తాప్రభ)** మండలంలోని నెర్నూరు పాతపాడు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పంట వేసిన రైతులు తప్పనిసరిగా ఈపంటలో నమోదు చేయించుకోవాలని చేజర్ల మండల వ్యవసాయ అధికారి పి.హిమబిందు తెలిపారు. అన్నదాత సుఖీభవలో ఎన్పిసిఐ లింక్ లేని రైతులు తప్పని సరిగా ఎన్ పి సి ఐ లింక్ చేసుకుంటే డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఎన్పిసిఐ లింక్ లేని వారి జాబితా విఎఎల వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది నాగభూషణం మాధురి మరియు రైతులు పాల్గొన్నారు.

## హెలిప్యాడ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఆదాల



**నెల్లూరు జూలై 29 (వార్తాప్రభ)** నెల్లూరుకు ఈ నెల 31న విచ్చేయుచున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లల్లో భాగంగా నిర్మించనున్న హెలిప్యాడ్ నిర్మాణ స్థలాన్ని నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు వైయస్ జగన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలసిల రఘురాం జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ మాజీ ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కిల్లివేటి సంజీవయ్య విజయ డెయిరి చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాని పూజిత రెడ్డి ఇతర పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మంగళవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. వెంకటాచలం మండలం చెముడుగుంట గ్రామ శివారు ప్రాంతంలోని జిల్లా కేంద్ర కారాగారం(జిల్లా సెంటర్ జైల్) సమీపంలో నిర్మించనున్న హెలిఫ్యాడ్ నిర్మాణ స్థలాన్ని మాజీ ఎంపీ ఆదాల పార్టీ నాయకులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య పాశం శ్రీనివాస్ సిహెచ్ హరిబాబుయాదవ్ ఏసునాయుడు జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి లంకా రామశివారెడ్డి కొండేటి నరసింహారావు స్వర్ణ జీవన్ ప్రసాద్ షేక్ మొయిండ్దీన్ షేక్ హంషీద్ ఆలీ షేక్ షబ్బీర్ మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మిరెడ్డి షేక్ అల్లాబక్షు షేక్ కరీంల్లా బెల్లంకొండ వెంకయ్య నాని సాజిద్ తదితరులు ఉన్నారు.

# బీసీల సాంస్కృతిక ఉద్యమం బలోపేతం చేస్తాం

**● రాజ్యాధికారం కోసం బీసీ కవులు, కళాకారులు ఒక్కటి కావాలే ● తెలంగాణలో ఇక వచ్చేది బీసీల రాజ్యమే ● బీసీ కల్చరల్ ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక ● రాష్ట్ర అధ్యక్షులుగా వరంగల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దరువు అంజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోదారి శ్రీను ఎన్నిక ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**









**కుత్బుల్లాపూర్ జూలై 29 (వార్తాప్రభ) :** ప్రపంచ చరిత్రలో సాంస్కృతిక ఉద్యమం లేకుండా ఏ ఉద్యమం విజయవంతం కాలేదని, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం వరకు కవులు కళాకారులు రచయితలు సాంస్కృతిక సేనగా ఏర్పడి ఉద్యమిస్తేనే ఉద్యమాలు విజయం సాధించాయని, ఇప్పుడు తెలంగాణలో జరిగే బీసీల రాజకీయ పోరాటానికి సాంస్కృతిక ఉద్యమం తోడు అయితే ఇక వచ్చేది బీసీల రాజ్యమేనని ఇది ఎవరు ఆపలేరని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కవులు కళాకారులు తరలివచ్చి బిసి కల్చరల్ ఫోరం వేదికను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ఇప్పటివరకు రాష్ట్రంలోని బీసీ కళాకారులు కవులు సామాజిక దోపిడీ అసమాన తలపై, అలాగే ప్రాంతీయ వివక్ష పై తమ కలం ద్వారా, గలం ద్వారా పోరాడారని దీనితో తెలంగాణలో సామాజిక రాజకీయ చైతన్యంతో పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కూడా జరిగిందని, ఇప్పుడు తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై, అలాగే బీసీలకు రాజకీయ అధికారం కి కవులు కళాకారులు తమ కళాలను గలాలను ఓటు ఓటు చైతన్యంతో బీసీలను రాజకీయ చైతన్యంగా మార్చి రేపటి బీసీల రాజకీయ అధికారానికి బాటలు వేయాలని ఆయన అన్నారు. బీసీ కవులు కళాకారులు అంతా ఏకధాటిగా ముందుకు వచ్చి పార్టీ జెండాలను, ఎజెండాలను పక్కకు పెట్టి బీసీల భావజాల వ్యాప్తిని పల్లె పల్లెకు తీసుకెళ్లి బీసీ ఉద్యమ చరిత్రను తిరగరాయాలని, బీసీల రాజకీయ పోరాటంలో కోట్లాదిమందిని భాగస్వామ్యం చేయాలని కళాకారులకు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్ కుమార్ మాట్లాడుతూ బీసీ కళాకారులు ఏకం కావడం చాలా అభినందనీయమని, దేశ వ్యాప్తంగా కూడా బీసీల వాణి బలంగా వినపడుతున్న ఈ క్రమంలో దీనికి తోడు బీసీ కళాకారులు ఒక్కటే తమ రచనల ద్వారా పాటల ద్వారా ధూంధాంల ద్వారా బీసీల రాజకీయ చైతన్యాన్ని రగిలించాలని, కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కాకుండా ఒక బీసీ బిడ్డగా ఈ సమావేశానికి హాజరయ్యానని బీసీల ఐక్యత కోసం కళాకారులు కృషి చేస్తే వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, దేశంలో రాష్ట్రంలో బీసీలకు మంచి రోజులు రానున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఐక్యతకు తనవంతుగా కృషి చేస్తూ బీసీ రిజర్వేషన్ల ఆమోదానికి రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. బీసీ కల్చరల్ ఫోరం నూతన కార్యవర్గం ను ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు రాష్ట్ర అధ్యక్షులుగా వరంగల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దరువు అంజన్న,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా కోదారి శ్రీను,ఉపాధ్యక్షులుగా – అభినయ శ్రీనివాస్,అంబటి వెంకన్న, కోశాధికారిగా బీసీ రామలింగం, సంయుక్త కార్యదర్శిలుగా మల్లీక్ తేజ,బుర్ర సతీష్,ప్రకాష్, ప్రచార కార్యదర్శిలుగా..పొద్దు పోడుపు శంకర్, రాచకొండ రమేష్,రాచకొండ రంగన్న, సాంస్కృతిక కార్యదర్శిలుగా వడ్లకొండ అనిల్,జడల రమేష్,జీ వై కృష్ణ సహాయ కార్యదర్శిలుగా మధుప్రియ,మామిళ్ళ మౌనిక,పరకాల అజయ్,సిద్దిపేట శ్రీనివాస్,ఐల నరసింహ స్వామి, సలహా దారులుగామోహన్ బైరాగి,ఐలా నరసింహ చారి,సిద్దిపేట శ్రీనివాస్,ఒగ్గు రవి,జనగామ సోమేశ్వర్, చారీ,యోచన,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నక్క శ్రీకాంత్,రాంసాగర్ లక్ష్మణ్,ముకుంద,పద్మావతి,సంస్కృతిక కార్యదర్శిలుగా– స్వామి డప్పు, సంబరాల బాలు,కందుకూరి బ్రహ్మ చారీ,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సమావేశంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, శేఖర్ సగర, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విక్రమ్ గౌడ్, శ్యాం కుర్మా, తారకేశ్వరి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణ, సంరక్షణ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం

**వర్షాకాలం లోపల పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తాం**
**అధికారులు, సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తదితరులతో కలసి వివిధ చేరువులను పరిశీలించిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జులై 29 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరికరణలో భాగంగా మంగళవారం నెక్సస్ ఎంపిక మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ కుఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనంలొ భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులను సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ మరియు ఇరిగేషన్ అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారునని, వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది” అని అన్నారు.కైదమ్మ కుంట చెరువు కు నేటి తో దశ దిశ మారినది అని,ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని,శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగినది అని,మురికి కూపంలాంటి చెరువు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయం గా పని చేసి నిరూపించడం జరుగుతుందని ,చెరువు పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యం గా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.నెక్సస్ సెలక్షన్ మాల్స్ వారు సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని,సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్న అని పీఏసీ చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ యు జి డి నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం,పునరుద్దరణ పనులు,వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా ప్రణాళిక తో పనులు చేపట్టాలని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువును సుందరవనం గా ,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని,అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు .చెరువు ల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.చెరువు లో మురుగు నీరు కలవకుండా చెరువు చుట్టూ ప్రత్యేకంగా యు జి డి పైప్ లైన్ నిర్మాణము చేపడుతున్నాం అని , దీని ద్వారా మురుగు నీరు మల్లింపు ప్రక్రియ చేపట్టి చెరువు లో ఎటువంటి కలుషిత నీరు కలవకుండా స్వచ్ఛమైన సుజల మంచి నీరు చెరువులో చేరేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ,పనులు త్వరితగతిన చేపట్టి త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.చెరువు చుట్టుపక్కల కాలనీ వాసులు మరియు ప్రజలు చెరువును సంరక్షించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా సామాజిక బాధ్యతో సంరక్షించుకోవలని, చెరువుల పరిరక్షణ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డిఈ నళిని,ఏఈ శ్రీనివాస్,సీఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జులై 29 (వార్తప్రభ)**పట్టణంలోని మిట్టగూడెం ప్రాంతంలో ఇటీవలె జరిగినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి స్థానికులు తాగునీటి సమస్యను తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ మరియు కమిషనర్ ని ఆదేశించి పైప్ లైన్ ఏర్పాటు పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకున్నారు.ఇప్పటికే ఆ పనులు ప్రారంభమవగా, ఎమ్మెల్యే స్వయంగా మిట్టగూడెం వద్ద పైప్ లైన్ వర్క్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, కౌన్సిలర్ కొట్టే నాగరాజు, గింజుపల్లి కృష్ణ, ఏలూరు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వేధింపుల వల్ల యువకుడు ఆత్మహత్య



**కదిరి :జూలై 29, (వార్తాప్రభ ప్రతినిధి)**రాజకీయ కక్షలతో పోలీసులు వడ్డెర యువకుని పై అక్రమ కేసు బనాయించి వేధింపులకు గురి చేయడంతో మండలం పులిగుండ్లపల్లి పంచాయతీ రాజనాల పల్లి కి చెందిన వడ్డే వల్లెపు నవీన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న మంగళవారం చోటు చేసుకున్నాయి. భాధితుడు ఆత్మహత్య కు మునుపు వీడియో లో తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత పంచాయితీ ఎన్నికల్లో నారాయణ సర్పంచ్ గా పోటి చేసారని ఆ రాజకీయ కక్ష తోనే అదే గ్రామానికి చెందిన సుగుణమ్మ అనే మహిళ ఇంటి దగ్గర గాయం తగిలి ఉండగా పలుకరించిన కారణంగా మేడలోని గొలుసు దొంగలించా డని రెడ్డి కమ్యూనిటీ ఏకమై బెదిరించి స్టేషన్లో అక్రమ కేసు బనాయించి, చెయ్యని నేరానికి బలవంతంగా ఒప్పుకోవాలని ఎస్సైహింసించినందునే తాను మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడు.

### మృతి కారకు లైన వారిపై చర్యలు తీసుకోవాలి:

**శ్రీ సత్యసాయి జిల్లా వడ్డెరల సంక్షేమ సంఘం నాయకులు.**




తలుపుల మండలం పులిగుండ్లపల్లి గ్రామపంచాయతీ రాజానిపల్లి వడ్డే వల్లెపు నవీన్ కుమార్ ఆత్మహత్య కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి ఉత్తన్న, ప్రధాన కార్యదర్శి గోగుల చక్రపాణి, ఉపాధ్యక్షుడు దండగల మారెప్ప తెలిపారు. ఆ గ్రామంలో రాజకీయ కక్షలతోనే రెడ్డి కమ్యూనిటీ మహిళతో చైను చోరీ చేసాడని పోలీసులు తో అక్రమ కేసు బలయించి, అవమానపరిచి, వేధింపులతో, మనోవేదన గురై ఆ యువకుడు మృతి చెందాడు అన్నారు. ఎస్సై పై జిల్లా ఎస్పీ ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రవ్యాప్తంగావడ్డెర్ల పై జరుగుతున్నాయని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలా తీసుకొని పక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సాధికార సమితి వర్గ కన్వీనర్ శ్రీనివాసులు, ఎర్రవకపల్లి గంగులప్ప, గొడ్డలగల శ్రీరాములు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇడగుట్టు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడపలోనూ ఆనందమే

**- సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్**



**పెడన జులై 29 (వార్తప్రభ)** పెడన మండల పరిధిలోని పెనుమల్లి నేలకొండపల్లి గ్రామాలలో తెదేపా అధిష్టానం ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు అనే వినూత్న కార్యక్రమనికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా స్థానిక శాసన సభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ తెదేపా నాయకులతో కలిసి పెనుమల్లి, నేలకొండపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కూటమి ఏడాది పాలనలో చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలు ఆనందంగా గడుపుతున్నారు అని అన్నారు.గ్రామంలో ఉన్న పలు సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడిక్కడే పరిష్కారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రజల శ్రేయస్సు ముఖ్యమని చెప్పారు.ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని ఇది ప్రజలు కుటుంబంపై చూపుతున్న నమ్మకానికి నిదర్శనం అన్నారు.ప్రజల ఆశయాలను నెరవేర్చడం మా బాధ్యత అని పేర్కొన్నారు.చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో ‘సూపర్ 6’ పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు.ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని కూటమి నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పెడన జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్, పెడన మండల పార్టీ అధ్యక్షుడు శలపాటి వీర ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్,మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఊచ వెంకయ్య బంటుమిల్లి డీసీ చైర్మన్ బొర్రా కాశీ నేలకొండపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు సమ్మెట రాంబాబు కట్టా నాగరాజు మురాల ఫణింద్రటీడీపీ మండల అధ్యక్షులు కట్టా సతీష్ ,గ్రామ టీడీపీ నాయకులు ఊచ మారుతి పాల్గొన్నారు.

## అంతరిక్ష రంగంలో అప్రతిహతంగా భారత్


**నేడు శ్రీహరికోట నుంచి నిసార్ ఉపగ్రహం ప్రయోగం**

అంతరిక్ష రంగంలో అప్రతిహతంగా భారత్ దూసుకెళుతోంది. గత 2 దశాబ్దాలుగా అంతరిక్ష రంగంలో భారత్ అద్భుత విజయాలతో ప్రపంచ దేశాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఇస్రో శాస్త్రవేత్తలు తక్కువ ఖర్చుతో చంద్రయాన్ సిరీస్ ప్రయోగాలు విజయవంతం చేసి అంతరిక్ష చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. భారతదేశం, అమెరికా సంయుక్తంగా నిసార్ అనే ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ ఉపగ్రహం భూమిపై సంభవించే ప్రకృతి వైపరీత్యాలను మరింత ఖచ్చితంగా అంచనా వేయడంలో సహాయపడుతుంది. అలాగే భూమిపై నిఘా ఉంచడానికి ఉపయోగపడుతుంది. ఈ ప్రయోగాన్ని బుధవారం శ్రీహరికోట నుండి చేపట్టనున్నారు. ఈ మిషన్ ద్వారా, రెండు దేశాల మధ్య అంతరిక్ష సహకారం మరింత పెరుగుతుంది. విపత్తు నిర్వహణ, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయని భావిస్తున్నారు.అంతరిక్షంలో భారత్–అమెరికా భాగస్వామ్యం అప్రతిహతంగా కొనసాగుతోంది. ఇటీవల యాక్సియం–4 మిషన్‌ను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసిన ఇస్రో–నాసా ఇప్పుడు మరో బృహత్తర ప్రయోగానికి సిద్ధమయ్యాయి. భూమిపైన సంభవించే ప్రకృతి వైఫరీత్యాలను మరింత కచ్చితంగా అంచనా వేసేందుకు, భూమిపై పక్కా నిఘాను ఉంచే నిసార్ ఉపగ్రహ ప్రయోగాన్ని చేపట్టేందుకు రెడీ అయ్యాయి. ఈ ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచే ప్రయోగించనున్నారు. ఈ మిషన్ రెండు దేశాలకు కీలకంగా మోదీ–ట్రంప్ అభివర్ణించడం గమనార్హం. ఈ ప్రయోగంతో భారత్–అమెరికా అంతరిక్ష సహకారం మరింత పెరగడమే కాకుండా విపత్తుల నిర్వహణ, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి.నిసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్ అని అర్థం. ప్రస్తుతం భూమిపై జరుగుతున్న మార్పులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి నాసా–ఇస్రోలు ఈ నిసార్ ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధం అవుతున్నాయి. ఈ చారిత్రాత్మక మిషన్.. భూ ఉపరితలం, మంచు పర్వతాలపై జరుగుతున్న చిన్న చిన్న మార్పులను గతంలో ఎన్నడూ లేనివిధంగా పూర్తి వివరాలతో నమోదు చేయనుంది. వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాల పర్యవేక్షణ, సముద్రపు మంచు, హిమానీనదాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి హై రిజల్యూషన్ ఫోటోలను షేర్ చేస్తుంది. అంతరిక్ష పరిశోధనల్లో శక్తిమంతమైనవిగా పేరున్న రెండు దేశాలు కలిసి ప్రయోగం చేపడితే అదే నిసార్. భారత్, అమెరికా కలిసి చేపట్టిన నిసార్ ఉపగ్రహం ప్రయోగం గురించి ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అత్యాధునిక టెక్నాలజీ వినియోగిస్తున్న ఈ శాటిలైట్ ప్రయోజనాలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. ప్రకృతి విపత్తుల నిర్వహణ, భూ వాతావరణంలో మార్పుల అధ్యయనం, సముద్రాల అధ్యయనంలో ఊహించని మార్పులు చోటు చేసుకోనున్నాయి. రక్షణ వ్యవహారాల్లోనూ ఈ ఉపగ్రహం కీలకం కానుంది. అలాగని ఈ ప్రాజెక్టు లాంచ్ ప్యాడ్ పైకి ఎక్కడం అంత తేలికేం కాలేదు. దీని వెనుక నాసా, ఇస్రో శాస్త్రవేత్తల పదేళ్ల కృషి ఉంది.నాసా , ఇస్రో కలిసి ప్రయోగిస్తున్న ఈ శాటిలైట్‌కు నిసార్ అని పేరు పెట్టారు. సుమారు రూ.12,500 కోట్ల ఖర్చుతో ఈ మిషన్‌ను చేపట్టారు. ఈ ఉపగ్రహాన్ని జూలై 30న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీ ఎస్ ఎల్ వీ ఎఫ్ –16 రాకెట్ ద్వారా సాయంత్రం 5. 40 గంటలకు ప్రయోగించేందుకు ముహూర్తం నిర్ణయించారు. ఈ రాకెట్ నిసార్ ఉపగ్రహాన్ని భూమికి 743 కి.మీ. ఎత్తులో, 98.40 డిగ్రీల కోణంలో భూ కక్ష్యలో ప్రవేశపెడుతుంది. నిసార్ శాటిలైట్‌లో ఎస్ ఏ ఆర్ అనే కొత్త టెక్నాలజీని వాడుతున్నారు. ఇందులో రెండు రకాల రాడార్లు ఉన్నాయి. ఇవి దట్టమైన అడవుల్లో కూడా సమాచారాన్ని సేకరించగలవు. భూ పొరల్లో కదలికలు, భూమిపై తేమ శాతాన్ని కూడా కచ్చితంగా అంచనా వేయగలుగుతుందంటే నిసార్ శాటిలైట్ ఎంత కీలకమైనదో అర్థం చేసుకోవచ్చు. భూమిని పరిశీలించే వాటిలో ఇప్పటివరకు ఈ ప్రయోగం చాలా ఖరీదైనది.నిసార్ ప్రత్యేకతలు ఇవీ : 2,392 కిలోల బరువు ఉన్న నిసార్ ఒక ప్రత్యేకమైన భూ పరిశీలన శాటిలైట్. ఇందులో నాసా ఎల్ –బ్యాండ్ , ఇస్రో ఎస్ –బ్యాండ్ ఉన్నాయి. డ్యూయల్–ఫ్రీక్వెన్సీ సింథటిక్ అపర్చర్ రాడార్‌తో భూమిని పరిశీలించే మొట్టమొదటి ఉపగ్రహం ఇదే. ఈ నిసార్ శాటిలైట్ భూగోళ మొత్తాన్ని స్కాన్ చేయనుంది. 12 రోజుల వ్యవధిలోనే పగలు, రాత్రి డేటాతో పాటు వాతావరణ సమాచారాన్ని కూడా అందించనుంది. నిసార్‌లోని రాడార్లు రోజుకు సుమారు 80 టి బి (టెరాబైట్లు) డేటాను ఉత్పత్తి చేస్తాయి. అంటే సుమారు 150.. 512 జీబీ హార్డ్ డ్రైవ్‌లను నింపేంత డేటాను అందిస్తుంది. నిసార్ అందించే డేటాను ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేసి స్టోర్ చేసి, క్లౌడ్ ద్వారా అందరికీ అందుబాటులో ఉండేలా చేయనున్నారు.నాసా, ఇస్రోల మధ్య మొదటి ఉమ్మడి ఉపగ్రహ మిషన్‌గా ఈ నిసార్ నిలవనుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాషింగ్టన్‌లో భేటీ అయిన నరేంద్ర మోదీ–డొనాల్డ్ ట్రంప్‌లు ఈ మిషన్‌ను భారత్–అమెరికా పౌర అంతరిక్ష సహకారానికి కీలకమైన సంవత్సరంగా అభివర్ణించారు. నిసార్‌లో భారత్, అమెరికా సమాన భాగస్వామ్యం ఉంది. అంతేకాకుండా నాసా, ఇస్రో మధ్య తొలి హార్డ్‌వేర్ సహకారాన్ని ఈ ప్రయోగం సూచిస్తుంది. ఈ ప్రయోగానికి కావాల్సిన రాడార్ సిస్టమ్‌లు, కమ్యూనికేషన్ టెక్నాలజీ, సైంటిఫిక్ డివైజ్‌లను నాసా అందించింది. స్పేస్ క్రాఫ్ట్, లాంచింగ్ వెహికల్, ఆపరేషనల్ సపోర్ట్‌ను ఇస్రో అందిస్తోంది. నాసా తరఫున జేపీఎల్ సంస్థ ఈ ప్రాజెక్ట్‌కు పనిచేస్తుండగా బెంగళూరులోని యూఆర్ రావు ఉపగ్రహ కేంద్రం, అహ్మదాబాద్‌లోని ఇస్రో స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఇస్రో వైపు పనిచేస్తున్నాయి. ఈ నిసార్ ప్రయోగంతో అంతరిక్ష రంగంలో భారత్, అమెరికా మధ్య పెరుగుతున్న సహకారంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించనుంది. చంద్రయాన్–1, ఇటీవల యాక్సియమ్ మిషన్ 4 వంటి సక్సెస్‌ఫుల్ మిషన్ల తర్వాత.. నిసార్ కూడా ఈ జాబితాలో చేరుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారత గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా పాల్గొన్న ఆక్సియమ్ మిషన్ 4లో తొలిసారిగా ఇస్రో, నాసా వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో కలిసి పనిచేయడం గమనార్హం.



**-ఇస్కా రాజేష్ బాబు ,**
**93973 99298**

## డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ...



**కృత్తివెన్ను జులై 29 (వార్తప్రభ)** డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన వైద్య చికిత్స కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మిధున తెలియజేశారు. 104 వైద్య సిబ్బందితో కలసి మంగళవారం కృత్తివెన్ను మండలం రంగారావుపేట గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జ్వరం వ్యాధి లక్షణాలు అయినా తలనొప్పి కీళ్ల కండరాల నొప్పులు వంటి ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మిధున తోపాటు, హెల్త్ అసిస్టెంట్ మల్లేశ్వరరావు, ఏ ఎన్ ఎం నరసమ్మ, ఎం ఎల్ హెచ్ పి దివ్య ఆశ వర్కర్లు పాల్గొన్నారు...

# యువత మత్తుకు బానిసలు కావద్దు : సిఐ సోమేశ్వరరావు





**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** కుటుంబాలు విచ్ఛిన్నం కావడానికి ప్రధాన కారణమైన మత్తుకు బానిసలు కావద్దని సిఐ సోమేశ్వరరావు సూచించారు. గుడివాడ రూరల్ సిఐ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై చంటిబాబుతో కలిసి సోమవారం రాత్రి మల్లాయిపాలెం గ్రామంలో పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో సి.ఐ. సోమేశ్వరరావు మాట్లాడుతూ ఎస్పీ గంగాధరరావు ఆదేశాల మేరకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. మహిళ భద్రత చిన్నారుల రక్షణ శాంతిభద్రతలకై సిఐ సోకేశ్వరరావు.. బహిరంగ ప్రదేశాల్లో గంజాయి రవాణా సేవించి వారు, మద్యం సేవించే వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి.. రోడ్డు ప్రమాదలపై అవగహన.. 112, శక్తి చట్టం, పోక్సో చట్టాలపై గ్రామాల్లో అవగహన.. జూదం కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.. బిడ్డల విద్య భవిష్యత్తు ప్రణాళిక తదితర అంశాలపై తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. తరువాత ట్రైనీ ఎస్సై సిబ్బందితో గ్రామం జల్లెడపట్టారు.

**గుడివాడ రూరల్ పరిధిలో.. :** గుడివాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ధీరజ్ వినిల్ ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో బహిరంగంగా మద్యపానం సేవించే వారిని డ్రోన్ నిఘా కెమెరా సహాయంతో పట్టుకుని వారిపై కేసు నమోదు చేయడమైనదని ఎస్సై చంటిబాబు తెలిపారు.

# దొంగతనాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి : సి ఐ సత్యన్నారాయణ




**హనుమాన్ జంక్షన్, జూలై 29 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఆర్.గంగాధర్ రావు ఉత్తర్వులు మేరకు, గన్నవరం డిఎస్పి చలసాని శ్రీనివాసరావు ఆదేశాలతో హనుమాన్ జంక్షన్ సిఐ కే వి వి ఎన్ సత్యనారాయణ పర్యవేక్షణలో వీరవల్లి సబ్ ఇన్స్పెక్టర్ మైనం శ్రీనివాసు మరియు సిబ్బంది తో మంగళవారం ఉదయం తేలప్రోలు సర్వీస్ రోడ్డు బండారిగూడెం గ్రామము కటింగ్ వద్ద వాహన తనిఖీ చేస్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ లో గతంలో వివిద పోలీస్ స్టేషన్ పరిదిలో పగలు,రాత్రి బైక్ దొంగతనలు, ఇంటి తాళాలు పగలగొట్టి అనేక నేరాలకు పాల్పడిన ముద్దాయిలయిన కాకినాడ కు చెందిన దేవ ప్రకాష్ , ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పెద్దప్రోలు అశోక్ కుమార్, విజయవాడకి చెందిన నాయిని ప్రభు కుమార్, తాడేపల్లి చెందిన వేము ప్రసన్న రాజు అను వారిని వీరవల్లి ఎస్ఐ మైనం శ్రీనివాస్ వారి సిబ్బంది సహాయంతో పట్టుకొని అరెస్ట్ చేసి కేస్ నమోదు చేసి నూజివీడు కోర్టు లో హాజరుపరిచారు. తిప్పనగుంట గ్రామంలో పగలు ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనం కేసులో దొంగలించబడిన బంగారపు వస్తువులు మొత్తం 16 గ్రాములు బంగారంనగదు 57,000 రూపాయలను వీరవల్లి సబ్ ఇన్స్పెక్టర్ పై ముద్దాయిల వద్ద నుండి స్వాదినపరుచుకొన్నారు. వారిని అరెస్ట్ చేసి, నూజివీడు కోర్ట్ లో హాజరు పరిచారు. ప్రజలు తమ ఇంటిని వదిలి ఇతర ప్రదేశములకు వెళ్తున్నప్పుడు, ఇంటికి ముందువైపు కాకుండా వెనుకవైపు తాళం వేసుకోవాలి. ఇంటిలో ఒక లైట్ వేసినట్లయితే , కొంత మేరకు దొంగతనాలను అరికట్టవచ్చును. బంధువుల ఇంటికి గాని ఇతర పనులు మిద ఇంటికి తాళం వేసినప్పుడు, మీ విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో పెట్టుకోవలెను. బైకులు ఇంటి బయట ఆవరణంలో పార్క్ చేసిన్నపుడు , చైన్ లాక్, ఫ్రంట్ వీళ్ళ రాడ్ కి అనుసంధానం చేసి తాళాలు వేసుకోవాలి. చైన్ స్నాచింగ్ జరుగుతున్నవి కావున మహిళలు బంగారం వేసుకొని, ఒంటరిగా తిరగరాదని హెచ్చరించారు.

# గుడివాడలో బిజెపి బలోపేతం దిశగా నాయకులు కృషి చేయాలి

● మొదటిసారిగా గుడివాడ విచ్చేసిన కృష్ణాజిల్లా బిజెపి అధ్యక్షుడు తాతినేని శ్రీ రామ్..

**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ కృష్ణా జిల్లా రథసారధి మొట్టమొదటిసారిగా గుడివాడ పట్టడానికి విచ్చేసి గుడివాడ ఒకటవ మరియు రెండవ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రథసారథి తాతినేని శ్రీరామ్ మాట్లాడుతూ ముందడుగు అనే కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ ఈరోజు గుడివాడ రావడం జరిగిందని గుడివాడ పట్టణంలో రెండు మండలాలకు ఏర్పాటు చేసి ఇద్దరు అధ్యక్షులు అని నియమించడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవ్వడానికి అవకాశం దొరికిందని దీని వినియోగించుకొని అన్ని వార్డులలో పార్టీని విస్తరిస్తూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మన కౌన్సిలర్లు ఉండేటట్టు భారతీయ జనతా పార్టీని ముందుకు నడపాలని విషయాన్ని నిర్దేశం చేశారు. అందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. వచ్చే నెలలో మన జిల్లాలో మన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటన ఉంటుందని, దానిని మనం సమిష్టిగా విజయవంతం చేసి భారతీయ జనతా పార్టీని రాష్ట్రం లోనే తిరుగులేని శక్తిగా నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒకటవ పట్టణ అధ్యక్షులు పోనీటి వెంకటేష్, రెండవ పట్టణ




అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, మాజీ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ శ్రీ రాజబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ, జిల్లా ఇంచార్జి ఉన్నమట్ల కపర్తి, మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు శలంకాయల లీల కుమారి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివాజీ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భిణీలు, పాలిచ్చే తల్లులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి..

- బాలింతలకు,మహిళలకు ఆహారం పట్ల అవగాహన తప్పనిసరి.
- పిల్లల ఎదుగుదలపై తల్లులు దృష్టి పెట్టాలి .
- ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి



**విశాఖపట్నం,జూలై 29 (వార్తాప్రభ) :** బాలింతలు,గర్భిణీలు పౌష్టిక ఆహారం తీసుకునేందుకు శ్రద్దచూపాలని,బిడ్డల ఎదుగుదల నాణ్యమైన ఆహారంతోనే సాధ్యమౌతుందని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పేర్కొన్నారు. లీ ఫార్మా లిమిటెడ్ కంపెనీ రోటరీ క్లబ్ వైజాగ్ సంయక్తంగా అనకాపల్లి జిల్లాలో గర్భిణులు, పాలిచ్చే తల్లుల కోసం పోషకాహార అవగాహన సదస్సు నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో గర్భిణులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, 50 మంది మహిళలకు పోషకాహార కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలా రాణి మాట్లాడుతూ మంచి పోషకాహారం ద్వారానే తల్లులు,గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారాని,ప్రతి స్త్రీ పౌష్టిక ఆహారం తీసుకొవాలని పిలుపునిచ్చారు.ప్రధానంగా ఆహార ప్రాముఖ్యత గురించి మరియు పిల్లల ఎదుగుదలకు మహిళలు ఎలా పోషణ పొందాలి అనే దాని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కోఆర్డినేటర్ సరోజిని , న్యూట్రిషనిస్ట్ మాధురి, జీఎన్ఎం భాగ్యలత, సీడీపీఓ ప్రభావతి మరియు రోటరీ క్లబ్ వైజాగ్ బృందం పాల్గొన్నారు.



# కర్మాగారాలకు మా మద్దతు ఎప్పుడు ఉంటుంది

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.....






**పెనుగంచిప్రోలు, జూలై 29 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, పెనుగంచిప్రోలు మండలం లోని కొనకంచి క్రాస్ రోడ్ లో గల పారామౌంట్ కర్మాగారాన్ని మంగళవారం సందర్శించారు.. ఇటీవల కాలంలో ప్రభుత్వ కార్యాలయాల పరంగా వచ్చిన ఇబ్బందులను పరిశీలించి వాటిని మరల పునరావృతం కాకుండా చూసుకుంటామని కంపెనీ యాజమాన్యానికి హామీ ఇచ్చారు.పారామౌంట్ అధినేత వెనిగళ్ళ సురేష్ కుమార్ నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయంగానిలిచిపోతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. మహాప్రస్థానం వాహనం ద్వారా ఉచిత అంతిమయాత్ర సేవలు, శివానంద ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు ఆహారం, 700 కుటుంబాలకు ప్రత్యక్షంగా ఉపాధి, గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్ లు, విపత్కర పరిస్థితులలో నియోజకవర్గానికి సహకారం, పి 4 పథకం ద్వారా 27 కుటుంబాలను దత్తత తీసుకోవడం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి సురేష్ కుమార్ అని ఆయన అన్నారు. ఇటువంటి ఉన్నత భావాలు కలిగిన వ్యక్తిని ఇబ్బంది కలిగించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విషయంపై ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతన నిర్మాణ పనులను ప్రారంభించమని ఉన్నత భావాలు కలిగిన సురేష్ కుమార్ కు తాము ఎప్పుడు భరోసాగా నిలుస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య తెలియజేశారు...

# గుడివాడ సమగ్ర అభివృద్ధి నా లక్ష్యం - ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● రూ.8 కోట్ల నిధులతో గుడివాడలో అభివృద్ధి పనులు.. సిఆర్‌డిఏ అనుమతుల తర్వాత మూడు వారాల్లోపు పనులు ప్రారంభం..



**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలో రూ.8 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేయనున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. అతి త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని గుడివాడ సమగ్ర అభ్యున్నతే తన లక్ష్యమన్నారు. ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో శానిటేషన్ మెరుగుకు తీసుకుంటున్న చర్యలు, సురక్షిత త్రాగునీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తీసుకోవలసిన చర్యలపై మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, అధికారులకు ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే రాము కృషితో ఇటీవల మంజూరైన క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రెక్చర్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం నిధులు రూ.8 కోట్లతో పట్టణంలో చేయనున్న అభివృద్ధి పనులను ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. పట్టణ అభివృద్ధికి 8కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఆ నిధులతో గుడివాడ పట్టణంలో రూ.3.18 కోట్లతో రోడ్లు, రూ.3.25 కోట్లతో డ్రెన్లు, రూ.1.17 కోట్లతో పార్కులు అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. రూ.40 లక్షల నిధులతో టిడ్కో కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి బోర్లు వేయనున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణ సమగ్ర అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎంఈ ఏ ఎస్ ఎన్ ప్రసాద్, డి.ఇలు సతీష్ చంద్ర, వరప్రసాద్ శివాజీ, ఎంఈలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ వాడకం పై ద్విచక్ర వాహనదారులకు గుడివాడ ట్రాఫిక్ పోలీసుల అవగాహన



**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** ఏలూరు రోడ్డు నాగవరప్పాడు సెంటర్ వద్ద గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పి నాగరాజు హెల్మెట్ లేని ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ వాడకం పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, హెల్మెట్ లేకుండా ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనాలను తీయరాదని చెప్పినారు. హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలు గురించి, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నిడిపితే ప్రమాదాలు జరిగినపుడు వచ్చే కష్టాల గురించి, అలాగే ఆర్థిక నష్టాల గురించి వివరంగా చెప్పినారు. మీరు మీ ఇంటిలోని మైనర్లు కు వాహనాలు ఇవ్వద్దని, మైనర్లు వాహనాలు నిడిపితే జరిగే ప్రమాదాల గురించి అవగాహన సదస్సులో తెలియజేశారు. ముఖ్యంగా 18 సం॥లు వయసు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మీ వాహనాలకు ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ ఎప్పుడూ దగ్గర ఉంచుకోవాలని సూచిస్తూ ట్రిపుల్ రైడ్ చేయవద్దని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని, చట్టాన్ని ఉల్లంఘించి ట్రాఫిక్ కి అంతరాయం కలిగించే వారు అధిక మొత్తంలో జరిమానాలు చెల్లించవలసి వస్తుందని వివరంగా ట్రాఫిక్ యస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామచంద్రరావు, ట్రాఫిక్ బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలను అమలు చేయాలి !




**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్తు స్మార్టుమీటర్లను వినియోగదారుల అనుమతి లేకుండా బిగించ వద్దని ఇచ్చిన ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని సీ పిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్.సీ.పి రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సీపియం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆఫీసులకి వర్తక సంఘాలకి మాత్రమే స్మార్ట్ మీటర్లు పెట్టమన్నామని చెప్పటం మోసపూరితమన్నారు. సాహితీ స్రవంతి అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ రాజస్థాన్ లో స్మార్టు మీటర్లు బిగించిన తరువాత విద్యుత్ బిల్లులు నాలుగైదు రెట్లు ఎక్కువ వచ్చాయన్నారు. స్మార్టు మీటర్లకు కేంద్ర ప్రభుత్వ అనుమతి లేదన్నారు. సీఐటీయూ నాయకులు ఆర్. కొండ మాట్లాడుతూ అదానీ మనుషలు ప్రజలను బెదిరించి మీటర్లను బిగించటం దారుణ మన్నారు. తక్షణమే స్మార్టు మీటర్లను ఆపకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వై. కోటేశ్వర రావు, ఏ. విజయ్ కుమార్, అప్పారావు, ఎస్. ఎఫ్. ఐ నాయకులు సమరం, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ ర్యాలీ..



**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** జూలై 29, 30 తేదీల్లో గుడివాడ మండలంలో సుందరయ్య భవనంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని గుడివాడ పట్టణంలో విద్యార్థుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ కృష్ణ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం మాట్లాడుతూ.. విద్యారంగంలో తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పీజీ విద్యార్థులకు ఫీజు రీయిమెంట్స్ కల్పించాలని జీవో నెంబర్ 77 రద్దు చేయాలని తల్లికి వందనం ప్రతి విద్యార్థిని విద్యార్థులకు వర్తింప చేయాలని డిగ్రీలో తీసుకొస్తున్న మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని సంక్షేమ ఆస్తులకు నిధులు కేటాయించాలని మెస్ చార్జీలు పెంచాలని కృష్ణయూనివర్సిటీ హాస్టల్ ని యుద్ధప్రాతిపదిగ్గా పూర్తిచేయాలని డిమాండ్ల మీద ఈ రోజు ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. దానితోపాటు విద్యారంగంలో వస్తున్న మారుల పై రేపు జరిగే చర్చల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రతినిధులతో చర్చించి సమావేశాల్లో కొన్ని తీర్మానాలు తీసుకోవడం జరుగుతుందని అలాగే ప్రతి విద్యార్థికి ఈ కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని ఫీజు రీయిమెంట్స్ కల్పించాలని ప్రభుత్వ పాఠశాలకు సంక్షేమ సంక్షేమ హాస్టళ్లకు మౌలిక వసతులు కల్పించాలని మంచినీరు ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని సమరం డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నాగేంద్ర, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు జగన్, గుడివాడ మండల కమిటీ సభ్యులు రుధీర్ పవన్ అభిలాష్ అర్జున్ తేజ పండు జెన్నీఫర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బీ.సీ.సంఘం మాజీ అధ్యక్షుడు దారం జయంతి వేడుకలు



**గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గం బీ.సీ. సంఘం మాజీ అధ్యక్షుడు దారం నరసింహారావు జయంతి కార్యక్రమాన్ని గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం, యక్కలి మణిదీప్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో గుడివాడ మున్సిపల్ కార్యాలయం వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దారం నరసింహారావు సతీమణి నాగలక్ష్మి పాల్గొని నరసింహారావు చిత్రపటానికి నివాళులర్పించి పేదలకు అన్నదానం నిర్వహించారు. గుడివాడ పట్టణంలో బీ.సీ ల ఐక్యతకు కృషిచేసి, బీ.సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎనలేని పోరాటం చేసిన దారం నరసింహారావు ఆశయాలను బీసీలు ముందుకు తీసుకువెళ్లాలని నాగలక్ష్మి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు మరియు దారం నరసింహారావు ఫ్రెండ్ సర్కిల్ పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేసిన ఉపాధ్యాయులు...



**కృత్తివెన్ను,జూలై 29 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ పోడు, కృత్తివెన్ను, నందు చదువుతున్నఇంటర్ విద్యార్థినులకు 10 వేల రూపాయలు విలువ చేసే ఇంటర్మీడియట్ స్టడీమెటీరియల్ ను పాఠశాల లో పనిచేసే పీజీటీ ఉపాధ్యాయులు 1. బి వీరాస్వామి 2. జె జ్యోతి 3. టి మురళీకృష్ణ 4.కె ఎన్ సుబ్రహ్మణ్యం కలసి విద్యార్థినిలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నందు హెడ్మాస్టర్ జె వీరాంజనేయులు , ఎం ఈ ఓ 2 కె ఎస్ డి వి ప్రసాద్ యు టి ఎఫ్ కృత్తివెన్ను అధ్యక్షులు యూ పురుషోత్తం, మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సాన ఏడుకొండలు , మరియు కె వెంకట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజల హర్షం



**కోడూరు,జూలై 29 (వార్తాప్రభ) :** కూటమిప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. మంగళ వారం కోడూరు మండల పరిధిలోని లింగారెడ్డి పాలెం గ్రామంలో సుపరిపాలనలో 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కడవకొల్లు నాంచారయ్య, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, మహమ్మద్ ఇమ్రాన్ భూత్ యూనిట్ క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.



గుడివాడ – పార్క్‌రోడ్ లోని సీతా రాంబ్రహ్మం మున్సిపల్ పార్కులో శిధిలావస్థకు చేరుకున్న శ్రీకృష్ణ భగవానుడి విగ్రహాన్ని శ్రీకృష్ణ భక్త బృందం సభ్యులు పునర్నిర్మించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్ సహకారంతో స్వామి వారి విగ్రహం పునర్ నిర్మించినట్లు భక్త బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ భగవాన్ భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.
**–గుడివాడ,జూలై 29 (వార్తాప్రభ) :**

